కంట్రోల్ స్విచ్చు నా దగ్గరుండదు



2

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - శుక్రవారం 13 మార్చి 2026 | సంపుటి: 10 | సంచిక: 68 | పేజీలు: 8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

22 వేల పెట్టుబడితో 3.5లక్షల ఆదాయం'



2



# గుడ్ బ్యాడ్ సర్వం తెలిసిన సీఎం

## ఆర్టీసీని మెచ్చుకున్న చంద్రబాబు.. అటవీ శాఖకు మందలింపు

**అమరావతి, మార్చి 12 (మనం ప్రత్యేక ప్రతినిధి):** అమరావతి వెలగపూడిలోని సచివాలయంలో రెండో రోజు గురువారం కలెక్టర్ల సమావేశం వాడిగా వేడిగా సాగింది. ఆర్టీసీ పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అదే సమయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మంత్రులు అంతా రాష్ట్రంలో పెట్టుబడుదారులను ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ సిబ్బంది సేవలకు సీఎం చంద్రబాబు కితాబు ఇచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఆర్టీసీ సేవల్లో గణనీయమైన మెరుగుదల కనిపించిందన్నారు. ఆర్టీసీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పనితీరును ప్రశంసించారు. రెండో రోజు జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడి ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో జిల్లా కలెక్టర్ల మధ్య పోటీ పెట్టాలని సీఎం సూచించారు. పెట్టుబడులు

...మిగతా 2లో

> రెండు రోజులపాటు సాగిన కలెక్టర్ల సమావేశంలో ఏపీ సీఎం అపర చాణక్యుడిలా వ్యవహరించారు. ప్రజలకు మేలు చేసే అధికారుల తీరును ప్రశంసిస్తూనే, అశ్రద్ధ వహిస్తున్న అధికారులను ప్రశ్నించారు. బాగా చేస్తే, మెచ్చుకోవడమే కాదు... ఓవర్ యాక్షన్ చేస్తే, మందలించడమూ తెలుసని నిరూపించారు. మంత్రులు, కలెక్టర్లు పద్ధతి మార్చుకోవాలి.. అందరూ మా దగ్గరకు రావాలి, టైమ్ లేదు, బయట వెయిట్ చేయండి, టైమ్ వచ్చినపుడు చూస్తాననే పద్ధతిని మార్చుకోవాలి. పెట్టుబడులకు మీరూ సహకరించాలని చంద్రబాబు హితబోధ చేశారు.

## శాంతిభద్రతలు జరభద్రం

ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

ప్రజల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు

2

## విశాఖలో డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటు చేయండి

### క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ తో మంత్రి లోకేష్ భేటీ



**విశాఖపట్నం:** క్యాప్ జెమిని సీఈవో ఐమాన్ ఇజ్జత్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో విశాఖపట్నం ఐటీ, డేటా సెంటర్ హబ్ గా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలోనే అతిపెద్దదైన గూగుల్ డేటా సెంటర్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయి. ఇప్పటికే కాగ్నిజెంట్, టీసీఎస్ లాంటి సంస్థలు విశాఖలో ల్యాండ్ అయ్యాయి. మరో మూడునెలల్లో భోగాపురం అంతర్జాతీయ

...మిగతా 2లో

## విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్

### పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ఏపీ పర్యాటక శాఖ, మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య ముంబయిలో అవగాహన ఒప్పందం



**అమరావతి, మార్చి12 మనం ప్రత్యేక ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరో కీలక అడుగు వేసింది. విశాఖపట్నంలో అత్యాధునిక అమ్యూజ్మెంట్ పార్క్

...మిగతా 2లో



రంజాన్ వేళలు

తేది: 13-3-2026

సహర్: ఉదయం 5.04

ఇఫ్తార్: సాయంత్రం 6.31

## ప్యాలెస్ డేటాతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్

- కాగ్ నివేదికను వక్రీకరిస్తూ సొంత మీడియా ముందుకి వచ్చి అబద్ధాలు
- వ్యవస్థలన్నీ తన సొంత ప్రయోజనాల కోసం విధ్వంసం చేసి ఇపుడు కొత్త డ్రామా..
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, పల్లా శ్రీనివాసరావు



**అమరావతి/విశాఖపట్నం మనం న్యూస్ మార్చి 12:** రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశాలను వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య వేదిక అయిన శాసనసభను పక్కనపెట్టి ఇవాళ సొంత మీడియా ముందు పచ్చి అబద్ధాలు మాట్లాడడం ద్వారా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు ముందుకు రాకుండా దాగుడుమూతలు ఆడి, సాక్షి పత్రిక తయారు చేసిన స్క్రిప్టు చదివి వినిపించడం ఆయన రాజకీయ స్థాయిని తెలియజేస్తోందన్నారు. టీం-11 బ్యాచ్తో అసెంబ్లీకి వచ్చి

...మిగతా 2లో

## మనం విన్నపం!

# గ్యాస్ బ్లాక్ చేయవద్దు!



**అమరావతి, మనం ప్రత్యేక ప్రతినిధి:** యుద్ధం కమ్మిన కారు మేఘాలు... సామాన్యుడిపైనా కమ్ముకుంటున్నాయి. ఇరాన్- ఇజ్రాయేల్ అమెరికాల మధ్య యుద్ధం ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్న తరుణంలో, దాని సెగ ప్రపంచం అంతా తగులుతోంది. ముఖ్యంగా చమురు, గ్యాస్ సంక్షోభానికి దారితీస్తోంది. గ్యాస్ షార్టేజ్ అవుతోందనే మాట, ఆ నోటా, ఈ నోటా జనంలో చేరి... మనం అంతా ఇబ్బందిపడే పరిస్థితి ఎదురవుతోంది. ఈ క్లిష్ట తరుణంలో మనం న్యూస్ జనం శ్రేయస్సు కోసం చేస్తున్న విన్నపం... దయ చేసి గ్యాస్ బ్లాక్ చేయ వద్దు. కృత్రిమ కొరత సృష్టించవద్దు.దేశంలో గ్యాస్ కొరత లేదని కేంద్రం ప్రకటించింది. వంటగ్యాస్ కొరతపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ప్రతి రోజు 50 లక్షల సిలిండర్లు సరఫరా చేస్తున్నాం... హర్మూజ్ జలసంధి నుంచే అధిక శాతం దిగుమతి అవుతోంది. హర్మూజ్ జలసంధిలో

...మిగతా 2లో


పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ

మార్చి 15న పుష్పయాగ మహోత్సవం

3

## మార్చి 14 నుండి 21 వరకు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 523వ వర్ధంతి ఉత్సవాలు

మార్చి 14న మెట్లోత్సవం



3

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

### సర్వే పూర్తి కాని మరియు ఇనాం భూములు సాగు చేస్తున్న 586 మంది రైతులకు లబ్ధి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి,మార్చి 12 మనం ప్రతినిధి:** అన్నదాతా సుఖీభవా అంటూ ప్రతీ రైతన్న శ్రేయస్సు కోరుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ప్రతీ రైతన్నకు అండగా నిలుస్తోందని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ కలిపి ఏడాదికి ఒక్కో రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని మంత్రి పేర్కొన్నారు. నేటికి రెండు విడతల్లో 14 వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం 6 వేల 309.44 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్

...మిగతా 2లో

## అభివృద్ధి పేరుతో ఆదివాసులను శరణార్థులుగా మార్చరాదు

### రాజ్ భవన్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ని కలిసిన ప్రతినిధి బృందం



**విజయవాడ, మార్చి 12,(మనం ప్రతినిధి):** రాష్ట్రంలో ఆదివాసుల హక్కులు రక్షించడంతో పాటు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ నిబంధనలు సమర్థంగా అమలు చేయాలని కోరుతూ జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ సభ్యులు గురువారం విజయవాడలోని రాజ్ భవన్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ని కలిశారు. అనంతరం రాజ్ భవన్ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడిన

...మిగతా 2లో

## యుద్ధం ముగింపునకు మూడు షరతులు విధించిన ఇరాన్



**టెహ్రాన్, మార్చి 12:** అమెరికా, ఇజ్రాయెల్ తో చేస్తోన్న యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్ ముందుకువచ్చింది. కానీ మూడు షరతులు విధించింది. ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఎక్స్ లో పోస్టు చేశారు. 'పశ్చిమాసియా ప్రాంతంలో శాంతికి ఇరాన్

...మిగతా 2లో

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపేయాలి

ఐరాసలో తీర్మానం.. కో స్పాన్సర్గా వ్యవహరించిన భారత్

2

## భారతా నౌకలు హర్మూజ్ నుంచి వెళ్లొచ్చు

### మన చమురు రవాణాను అనుమతించిన ఇరాన్

**టెహ్రాన్, మార్చి 12:** ప్రపంచ ఇంధన సంక్షోభం వేళ భారత్కు భారీ ఊరట లభించినట్లు తెలుస్తోంది. భారత్ జెండాతో ఉన్న నౌకలు హర్మూజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు ఇరాన్ అనుమతించినట్లు సమాచారం. విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్, ఇరాన్

...మిగతా 2లో

అమెరికా ట్యాంకర్పై సూసైడ్ బోటు దాడి..


## భారతీయుడి మృతి

2

## అమెరికాను భయపెడుతున్న మస్కిటో ఫ్లీట్

**టెహ్రాన్, మార్చి 12:** ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్ ఉక్కు పిడికిలి బిగించేందుకు ఇరాన్ ఓ ప్రత్యేక దళాన్నే సిద్ధం చేసింది. అయితే ఇది పూర్తిస్థాయిలో రంగంలోకి దిగలేదు. అమెరికా మూడు భారీ యుద్ధ విమాన వాహక నౌకలను గల్ఫ్

...మిగతా 2లో



మిత్ర దేశమైనా సరే..

## భారత్ సహా 301 చట్టం ప్రయోగిస్తం

### సుంకాలపై ట్రంప్ మరో విన్యాసం



**వాషింగ్టన్, మార్చి 12:** ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలు చెల్లవంటూ అగ్రరాజ్య సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. దీంతో ఇతర దేశాల నుంచి ఎలాగైనా టారిఫ్ లు వసూలుచేయాలని కంకణం కట్టుకున్న ట్రంప్.. ఇందుకోసం కొత్తదారులు వెతుకుతున్నారు. తాజాగా 'సెక్షన్ 301' ఆయుధాన్ని బయటకు తీశారు. దీనికింద భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక

...మిగతా 2లో

# కంట్రోల్ స్విచ్చు నా దగ్గరుండదు

## విపక్షాల విమర్శలపై స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యలు

**ఢిల్లీ, మార్చి 12:** విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో గురువారం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. ప్రతి ఎంపీకి సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి తాను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించానని ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. 'సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయి. ప్రధాని, మంత్రులు కూడా ఏవయినా ప్రకటనలు చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలి. మైక్రోఫోన్లు ఆన్ లేక ఆఫ్ చేయడానికి స్పీకర్ వద్ద ఎలాంటి బటన్ ఉండదు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుంది' అని తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తోన్న విమర్శలకు బిర్లా సమాధానం ఇచ్చారు. రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది.



# గ్యాస్ బ్లాక్ చేయవద్దు!

(మొదటి పేజీ తరువాయి)

28 భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయి. కాబట్టి, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం ప్రకటించింది. ఇక గ్యాస్ సంక్షోభాన్ని నివారంచడంలో రాష్ట్రాలదే కీలకపాత్ర అని, బ్లాక్ మార్కెట్ను రాష్ట్రాలే నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం చెపుతోంది. ఇదీ... మనం న్యూస్ రియల్ రిపోర్టింగ్... కానీ, ఇక్కడి వ్యాపారులు కొందరు యుద్ధాన్ని సాకుగా చూపి, ధరలన్నీ పెంచే కుయుక్తులు పన్నుతున్నారు. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించి, బండలు బ్లాక్ లో అమ్మాలనిచేస్తున్నారు.

ఇక గృహ వినియోగదారులు కొందరు, అధిక రేటుకు ఆశపడి గృహ సిలిండర్లను హోటళ్లకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతానికి మనకు ఎలాంటి ఇబ్బంది లేకున్నా, ఇలా చేయటం వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని మనం న్యూస్ హెచ్చరిస్తోంది. అందుకే, ప్రజలంతా, మనమంతా కలిసి, గ్యాస్ బ్లాక్ మార్కెట్ కాకుండా అప్రమత్తం కావాలి. దయచేసి గృహ అవసరాలకు ఉపయోగకరమైన గ్యాస్ సిలిండర్లు హోటల్స్ కు చేరనీయవద్దు... హోటల్ యాజమాన్యం సబ్సిడీ గ్యాస్ వినియోగించవద్దు.

# సర్వం తెలిసిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

రాబట్టడం, వాటిని గ్రౌండ్ అయ్యేలా చూడడంలో కలెక్టర్లు ప్రోయాక్టీవ్ గా ఉండాలన్నారు. పెట్టుబడులు వస్తే, స్థానికంగా యువతకు ఉపాధి, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతాయని, విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ రీజియన్ కు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, అమరావతికి పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ , తిరుపతి రీజియన్ కు ముఖేష్ కుమార్ మీనా బాధ్యత వహిస్తారని తెలిపారు. ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని, అనుమతులు వేగంగా ఇవ్వటంతో పాటు భూ కేటాయింపులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరిగేలా చూడాలన్నారు. ఓర్వకల్లులో పారిశ్రామిక క్లస్టర్ రూపకల్పన చేశామని, ఇప్పుడు ఎయిర్ పోర్టు లాంటి మౌలిక సదుపాయాలు కూడా వచ్చాయని, భవిష్యత్తులో ఓ మేజర్ పారిశ్రామిక హబ్ గా మారుతుందనారు. కడప జిల్లాలో కొప్పర్తి కూడా ఆ పారిశ్రామిక క్లస్టర్ గా తయారు కావాలన్నారు. 2019-24లో రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదని, అమర్ రాజా కంపెనీ తిరుపతిలో కార్పోరేట్ ఆఫీస్ పెడితే, వారినీ గత పాలకులు పారిపోయేలా చేశారన్నారు. 2014-19లో పరిశ్రమలకు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం వేరే అవసరాలకు వాడేసిందని సీఎం విమర్శించారు. ఏదైనా జిల్లాల్లో పరిశ్రమలు రాకుంటే ఆ జిల్లాల్లో టూరిజం ప్రమోట్ చేయాలి... లేదా ఐటీని ప్రమోట్ చేయాలి... ఎంఎస్ఎంఈలు ప్రమోట్ చేయాలి.. అగ్రికల్చర్ ప్రమోట్ చేయాలన్నారు.

### యువరాజ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్

పెట్టుబడుల ప్రతిపాదనలపై రాష్ట పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరిస్తూ.జూన్ 2024 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం విస్తృత చర్యలు తీసుకుందన్నారు. 20,35,261 కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 771 కంపెనీలు ముందుకొచ్చాయి. వీటి ద్వారా దాదాపు 22,43,931 మందికి ఉపాధి అవకాశాలు కలుగనున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్ట్, గూగుల్ భూమి కేటాయింపు, విశాఖపట్నం జిల్లాలో గూగుల్ ప్రాజెక్ట్, నెల్లూరు జిల్లాలో పలు పరిశ్రమల ప్రాజెక్టులు, తిరుపతి జిల్లా శ్రీ సిటీలో ఔప ప్రాజెక్ట్, అలాగే కర్నూలు జిల్లాలో రిలయన్స్ ప్రాజెక్ట్ వంటి ముఖ్యమైన ప్రాజెక్టుల అమలులో పురోగతి సాధించారని కలెక్టర్లకు కితాబు ఇచ్చారు.

# శాంతిభద్రతలు జరభద్రం

**అమరావతి,మనం ప్రత్యేక ప్రతినిధి:** కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదా లు తగ్గించేలా పటిష్ట కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రతీ ప్రాణమూ విలువైనదే. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోండి.ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలి... సమన్వయంతో పని చేయాలని చెప్పారు. శ్రీకాకుళం లాంటి కొన్ని జిల్లాల్లో చేపడుతున్న ఉత్తమ విధానాలను ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగానే వ్యవహరించాలి...ఎవరైనా సరే ఉపేక్షించకండని సూచించారు. బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్లు కొనుగోలుకు రూ.44 కోట్లు విడుదల చేస్తామని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లాంటి అంశాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు.అనకాపల్లి, పశ్చిమ గోదావరి, విశాఖ, తదితర జిల్లాల్లోని బ్లాక్ స్పాట్లపై దృష్టి పెట్టాలి. బ్లాక్ స్పాట్స్ పై ఫోకస్ పెట్టండి ప్రమాదాల నివారణ లో రిజల్ట్ కనిపించాలి.జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లు ప్రతీ బ్లాక్ స్పాట్లను తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలి.మహిళలపై జరుగుతున్న నేరాల్లో నిందితులకు భయం ఉండేలా కఠినంగా చర్యలుంటాయన్నారు. మహిళపై నేరాల్లో జీరో టాలరెన్సు ఉండాలనిమ, అప్పుడే మార్పు సాధ్యం' మదనపల్లి తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఎస్పీలు కఠినంగా ఉండాలన్నారు. మహిళలపై గృహ హింస కేసుల్లోనూ తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారు.అవసరమైన చోట పోలీస్ సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి. సైబర్ క్రైమ్, మనీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేసేలా విశాఖ పోలీసులు రూపొందించిన ప్రచార వీడియోలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రిాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరత అనేది లేకుండా చర్యలు తీసుకోవాలి.' కొత్త జిల్లాలు, సున్నితమైన ప్రాంతాలు, సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండే దేవాలయాల వద్ద అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలి.

**రాష్ట్రంలో నేరాల రేటు 6 శాతం మేర తగ్గింది. శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయి.**
**ఆర్థిక నేరాలు, సైబర్ ఫ్రాడ్స్ కూడా పెరిగాయి. వీటిని కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలి.**
**శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయి.**
**రోడ్ సేఫ్టీ చర్యలు మరింతగా చేపట్టాలి.**
**అవసరమైన చోట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలి.**
**503 బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సరి చేయండి.**
**మహిళలపై నేరాలు తగ్గాయి... మరింతగా అప్రమత్తంగా ఉండాలి.**
**రౌడీషీటర్లను కట్టడి చేయడానికి డ్రోన్లతో నిఘా పెట్టే అంశాన్ని పరిశీలించాలి.**
**గత పాలనలో గంజాయి, అక్రమ మద్యం లాంటివి విచ్చలవిడిగా ఉండేవి**

# 22 వేల పెట్టుబడితో 3.5లక్షల ఆదాయం'..

- **ప్రచార వీడియోలన్నీ ఫేక్**

**ఢిల్లీ, మార్చి 12:** పెట్టుబడి పథకాల పేరిట సైబర్ కేటుగాళ్లు నయా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్టుగా డీప్ఫేక్ వీడియోలను సృష్టించి అమాయకుల్ని దోచుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ వీడియోల కింద ఇచ్చిన లింక్ పై క్లిక్ చేయాలని పేర్కొంటూ మోసాలకు పాల్పడుతుండటంపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేవలం రూ.22 వేల పెట్టుబడితో నెలకు రూ.3.5లక్షల ఆదాయం పొందేలా ఓ ఇన్వెస్ట్మెంట్ స్కీమ్ను ప్రధాని మోడీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారం అవుతున్న ఈ వీడియోలు నకిలీవని స్పష్టం చేసింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్చెక్ విభాగం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది. 'ఇది ఏఐ జనరేటెడ్ విధానంలో సృష్టించిన నకిలీ పెట్టుబడి స్కామ్ వీడియో. ఫేస్బుక్లో ప్రధాని మోడీ మాట్లాడుతున్నట్టుగా ఏఐ ద్వారా డిజిటల్గా సృష్టించిన ఈ వీడియో పూర్తిగా నకిలీది. ప్రధాని నరేంద్ర మోదీ లేదా భారత ప్రభుత్వం ఇటువంటి ఏ పెట్టుబడి పథకాన్నీ ఆమోదించలేదు.

# విశాఖలో డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయం ప్రారంభం కాబోతోంది. దేశంలో మరే ప్రాంతంలోని లేని ఐటీ ఎకో సిస్టమ్ విశాఖపట్నానికి మాత్రమే సొంతం. అన్నివిధాల అనుకూలతలు కలిగిన విశాఖలో 20వేల ఉద్యోగాలు కల్పించే సామర్థ్యం గల ఐటీ డెవలప్ సెంటర్, జీసీసీ, క్లౌడ్ సర్వీసెస్, బీపీఎం వర్టికల్స్ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్స్ (ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అభివృద్ధి, డిజిటల్ టాలెంట్ పైప్ లైన్) ఏర్పాటు కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలిసి కో డెవలప్ మెంట్ పార్టనర్ గా వ్యవహరించండి. క్యాప్ జెమినీ డెడికేటెడ్ క్వాంటం వర్టికల్ ను స్థాపించడమేగాక ఆప్టిమైజేషన్, ఫైనాన్సియల్ సర్వీసెస్, సస్టయినబిలిటీ వంటి రంగాల్లో ఎంటర్ ప్రైజ్ కస్టమర్ సేవల అభివృద్ధికి ప్రపంచస్థాయి సాంకేతిక భాగస్వాములతో కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ స్పందిస్తూ... 1967లో పారిస్ కేంద్రంగా ఏర్పాటైన తమ సంస్థలో ప్రపంచవ్యాప్తంగా 3.4లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, అందులో 2లక్షల మంది వరకు ఒక్క భారత్ లోనే ఉన్నట్లు తెలిపారు. స్ట్రాటజీ ట్రాన్స్ఫర్మేషన్, క్లౌడ్, డేటా ఏఐ, డిజిటల్ ఇంజనీరింగ్, ఎంటర్ ప్రైజ్ ప్లాట్ ఫామ్స్, మేనేజ్డ్ సర్వీసెస్, సైబర్ సెక్యూరిటీలో కోర్ వర్టికల్స్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. భారత్ లోని హైదరాబాద్, చెన్నై, ముంబయి, పూనే, నోయిడా, కోల్ కతా, గురుగ్రామ్, భువనేశ్వర్ సహ 13నగరాల నుంచి తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమాన్ ఇజ్జత్ చెప్పారు.

# యుద్ధం ముగింపునకు మూడు షరతులు విధించిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

కట్టుబడి ఉంది. రష్యా, పాకిస్థాన్ నాయకులతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించాను. అమెరికా రగిల్చిన యుద్ధాన్ని ముగించేందుకు మా మూడు షరతులను అంగీకరించాలి. ఇరాన్ చట్టబద్ధ హక్కుల్ని గుర్తించాలి. నష్టపరిహారం చెల్లించాలి. భవిష్యత్తులో దురాక్రమణలు జరగకుండా పటిష్ఠమైన అంతర్జాతీయ హామీలు ఉండాలి' అని అధ్యక్షుడు డిమాండ్ చేశారు.

# భారత్ నౌకలు హర్మూజ్ నుంచి వెళ్లొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఈ ఉపశమనం లభించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో పుష్పక్, పరిమళ్ పేరిట ఉన్న రెండు ఇండియన్ ట్యాంకర్లు హర్మూజ్ జలసంధిని దాటినట్లు పేర్కొన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఐరోపా దేశాలకు చెందిన నౌకలు ఆంక్షలు ఎదుర్కొంటున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి జైశంకర్-అరాగ్చీల మధ్య మూడుసార్లు చర్చలు జరిగాయి. మంగళవారం ఇద్దరి మధ్య జరిగిన ఫోన్కాల్ వాటిల్లో ఒకటి. హర్మూజ్ నుంచి ట్యాంకర్లు సురక్షితంగా గమ్యస్థానానికి చేరడంపై వారు ప్రధానంగా మాట్లాడుకున్నారు. ఇక, జైశంకర్ బుధవారం రష్యా, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులు, ఐరోపా నేతలతోనూ మాట్లాడారు. వీరు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపై ప్రస్తుత సంక్షోభ ప్రభావాన్ని చర్చించుకున్నారు.

### ముంబయి పోర్టుకు చమురు నౌక..

లైబీరియా జెండాతో ఉన్న చమురు నౌక ముంబయి పోర్టుకు చేరుకుంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ భారత్ కెప్టెన్ హర్మూజ్ మీదుగా దానిని బుధవారం సురక్షితంగా తీసుకువచ్చారు. సౌదీ అరేబియాలోని రాస్ తనురా పోర్టో అది చమురు లోడ్ చేసుకుంది. మార్చి ఒకటిన రాస్ తనురా నుంచి బయలుదేరింది.

# ప్యాలెస్ డేటాతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ ప్రసంగం వరకే ఉండి బయటకు వెళ్లిపోవడం ద్వారా తనను ఎన్నుకున్న ప్రజలను జగన్ మోసం చేశాడని పల్లా విమర్శించారు. కౌన్సిల్లో తన ఎమ్మెల్సీలతో రభస చేయించి, చర్చలకు వచ్చే సమయానికి బయటకు వెళ్లమని తాడేపల్లి నుంచి ఆదేశాలు జారీ చేయడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు.

### ప్యాలెస్లో డేటాతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం

కాగ్ నివేదికను కూడా తప్పుబడుతూ తాడేపల్లి ప్యాలెస్లో తయారు చేసిన డేటాను కాగ్ రిపోర్ట్గా చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని పల్లా ఆరోపించారు. ఐదేళ్ల ఆర్థిక విధ్వంసానికి పాల్పడిన జగన్ రెడ్డి ఇప్పుడు కాగ్ నివేదికను వక్రీకరించి తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కాగ్ నివేదికలో చూపిన రూ.81,071 కోట్ల అప్పులో పెద్ద భాగం జగన్ ప్రభుత్వం చేసిన అప్పేనని పల్లా గుర్తుచేశారు. ఆ ఏడాదిలో ఏప్రిల్, మే నెలల్లోనే సుమారు రూ.27,205 కోట్ల అప్పు తీసుకున్నది జగన్ ప్రభుత్వమేనన్నారు. ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు దాదాపు రూ.9.74 లక్షల కోట్లకు చేరాయని అధికార గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు.ఆర్బీఐ ద్వారా రూ.4.38 లక్షల కోట్లు, కార్పొరేషన్ల ద్వారా రూ.2.48 లక్షల కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీగా దాదాపు రూ.80 వేల కోట్లు తీసుకున్నారని చెప్పారు. కాంట్రాక్టర్లకు, పథకాల పెండింగ్ బిల్లులు మాత్రమే రూ.1.13 లక్షల కోట్లు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.21,980 కోట్లు, సివిల్ సప్లైస్ మరియు పవర్ డిస్కామ్ బాకీలు సుమారు రూ.70 వేల కోట్లు ఉన్నాయని వివరించారు. ఐదేళ్లలో రూ.3 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశామని చెప్పే జగన్ కార్పొరేషన్ అప్పులు, గ్యారంటీ అప్పుల గురించి మాత్రం మాట్లాడడం లేదన్నారు.



# గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ఆపేయాలి

- **ఐరాసలో తీర్మానం.. కో స్పాన్సర్గా వ్యవహరించిన భారత్**

**న్యూయార్క్, మార్చి 12:** ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ భీకర స్థాయిలో దాడులు చేస్తున్నాయి. ఇరాన్ కూడా గల్ఫ్ దేశాల పై విరుచుకుపడుతోంది. ఇప్పటికైనా టెహ్రాన్ ఈ దాడులను ఆపేయాలని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. భారత్ కో స్పాన్సర్గా తీసుకొచ్చిన ఈ తీర్మానానికి ఆమోదం లభించింది. బహ్రెయిన్ తీసుకొచ్చిన ఈ తీర్మానంలో 130 దేశాలు కో స్పాన్సర్లుగా ఉన్నాయి. అందులో భారత్ కూడా ఒకటి. ఇరాన్ దాడులు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ యుద్ధం ప్రపంచ శాంతిభద్రతలకు తీవ్ర ముప్పును కలిగిస్తోందని ఆరోపించారు. 'బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్లపై ఇరాన్ చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలి' అంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయలేదు. భద్రతామండలిలో మొత్తం 15 సభ్యదేశాలు ఉండగా.. 13 ఓట్లతో దీనికి ఆమోదం లభించింది. ఈ ఓటింగ్ ప్రక్రియకు ఇరాన్ మిత్రదేశాలైన చైనా, రష్యాలు దూరంగా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ చర్యలను కూడా ఐరాస భద్రతా మండలి ఖండించిం. అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబంలోని వారితో సహా పలువురు కీలక అధికారులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# భారతీయుడి మృతి

**టెహ్రాన్, మార్చి 12:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్ ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్సీ విష్ణు, గ్రీస్కు చెందిన జెఫిరోస్గా గుర్తించారు. సేఫ్సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్కి మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

# భారత్ సహా 301 చట్టం ప్రయోగిస్తం

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కంబోడియా, థాయ్లాండ్, దక్షిణ కొరియా, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుందని గ్రీర్ వెల్లడించారు. కాగా.. ఈ జాబితాలో కెనడా లేకపోవడం గమనార్హం.

### ఏంటీ సెక్షన్ 301

ఇతర దేశాలు అనుసరిస్తున్న అన్యాయమైన వాణిజ్య విధానాలను సవాలు చేసేందుకు అమెరికాకు ఉన్న శక్తిమంతమైన ఆయుధమే ఈ సెక్షన్ 301. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు లభిస్తుంది. ఒకసారి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత.. అన్యాయమైన వాణిజ్య విధానాలపై అగ్రరాజ్యం సాక్ష్యాలను సేకరించే పనిలో ఉంటుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం లభిస్తుంది.

### భారత్ను ఎందుకు చేర్చారు..?

చైనా లాంటి ప్రత్యర్థులతో పాటు భారత్ వంటి మిత్రపక్షాల పైనా అమెరికా ఈ దర్యాప్తు చేపట్టడం చర్చకు దారితీసింది. భారత్లోని కొన్ని వాణిజ్య విధానాల వల్ల మన మార్కెట్లపై అమెరికాకు పరిమితులు ఉంటున్నాయని చాలాకాలంగా అగ్రరాజ్యం ఆందోళన వ్యక్తంచేస్తోంది. కొన్ని ఉత్పత్తులపై భారత్ అమలుచేస్తోన్న అధిక సుంకాలు, స్థానిక తయారీ, డేటా స్టోరేజీ, టెక్నాలజీ నిబంధనలు వంటివాటిపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతోంది. ఈ అంశాల పైనే కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, తాజా దర్యాప్తుతో భారత్పై వెంటనే పెనాల్టీలు పడే అవకాశం లేనప్పటికీ.. భవిష్యత్తులో కొన్ని రంగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. దీంతో ఆయా రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్ల సదస్సులో భాగంగా గురువారం శాంతిభద్రతల అంశంపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ఈ సెషన్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పాల్గొన్నారు. రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు పటిష్ట కార్యాచరణ, శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలపై నేరాలకు అడ్డుకట్ట తదితర అంశాలపై సీఎం సూచనలు చేశారు.

– అమరావతి,మనం న్యూస్



# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

(మొదటి పేజీ తరువాయి)

గుర్తు చేసారు. ఇప్పుడు మరో విడత శుక్రవారం అనగా, 13 మార్చ్ 2026 నాడు రైతుల ఖాతాలో మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుందని, కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే విజయనగరం జిల్లాలోని నాలుగు మండలాల్లో మొత్తం 586 మంది రైతులు, సుమారు 323.13 ఎకరాల సర్వే పూర్తి కానీ మరియు ఇనాం భూములను సాగు చేస్తున్నట్లు గుర్తించి, వారికి కూడా అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని మంత్రి పేర్కొన్నారు. జామి మండలం తాండ్రంగి గ్రామంలోని 37 మంది రైతులు సాగు చేస్తున్న 27.1 ఎకరాలు, గజపతినగరం మండలం పురిటిపెంట గ్రామంలో 61 మంది రైతులు సాగు చేస్తున్న 50.19 ఎకరాలు, సంతకవిటి మండలంలోని యం.యస్.ఆర్.పురంలో 172 మంది రైతులు సాగు చేస్తున్న 141.32 ఎకరాలు గొల్లలవలస గ్రామంలో 303 మంది రైతులు, సాగు చేస్తున్న 99.65 ఎకరాలు, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం గ్రామంలో 13 మంది రైతులు సాగు చేస్తున్న 4.87 ఎకరాలకు సంబంధించిన భూములకు సైతం పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# విశాఖపట్నంలో రూ.100 కోట్లతో భారీ అమ్యూజ్మెంట్ పార్క్, రిసార్ట్ ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

మరియు రిసార్ట్ అభివృద్ధి కోసం మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్తో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో ముంబయిలో జరిగిన ఐఅఅ్కఐ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్మెంట్ పారక్స్ అండ్ ఇండస్ట్రీస్) ఎక్స్పో-2026 వేదికగా పర్యాటక శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'లో భాగంగా, వినోద రంగాన్ని రాష్ట్ర పర్యాటక వృద్ధికి ప్రధాన చిహ్నంగా మలిచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో దాదాపు 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్క్ మరియు రిసార్ట్ విస్తరించి ఉండేలా ప్రణాళికలు రచించామన్నారు. ఇందులో 100 గదుల (ఓఛడు) సామర్థ్యం కలిగిన విలాసవంతమైన రిసార్ట్ ఉంటుందని, సుమారు 300 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 'మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ ప్రధాన కేంద్రంగా 2017లో ప్రారంభమైన మెసర్స్ మోడర్న్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్, వినోద రంగంలో దాదాపు తొమ్మిదేళ్ల అనుభవం కలిగి ఉంది. మోడర్న్ గ్రూప్ ఆధ్వర్యంలో వీరు 'మస్తీ ల్యాండ్' బ్రాండ్తో అమ్యూజ్మెంట్ పార్కులు, గేమింగ్ జోన్లు, రెస్టారెంట్లు మరియు రిసార్టులను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ నిర్వాహకులకు ఈ రంగంలో 40 ఏళ్లకు పైగా విశేష అనుభవం ఉందని' మంత్రి దుర్గేష్ వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నం నగరం గ్లోబల్ కోస్టల్ టూరిజం హబ్గా వేగంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. నగరంలో మెగా అమ్యూజ్మెంట్ పార్కులను ఏర్పాటు చేసేందుకు పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి వినోద మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.'కొత్త ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024-2029' ప్రకారం

ఈ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ (అ్కఖీఅ) అన్ని అనుమతులను త్వరితగతిన మంజూరు చేయనుందన్నారు. ఈ విధానం కింద 25 శాతం వరకు ఫిక్స్డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ, పారిశ్రామిక టారిఫ్ల ప్రకారం విద్యుత్ సరఫరా, 100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్మెంట్ వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

# అభివృద్ధి పేరుతో ఆదివాసులను శరణార్థులుగా మార్చరాదు

(మొదటి పేజీ తరువాయి)

డా. జె. పూర్ణచంద్రరావు, ఐపీఎస్ (విరమణ), మాజీ డీజీపీ, ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల వలన ఆదివాసులు తమ ఇళ్లు, జీవనాధారాలను కోల్పోయి తమ స్వంత భూమిలోనే శరణార్థులుగా మారే పరిస్థితి తీసుకు రావొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పి.వి. రమేష్, ఐఏఎస్ (విరమణ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి; మాజీ ఎమ్మెల్యేలు లకే రాజారావు, చందా లింగయ్య దొర; లక్ష్మణ మూర్తి; విశాఖ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు. ఇటువంటి ప్రాజెక్టులు విస్తారమైన సాగు ప్రాంతాలకు నీటిని అందించి వ్యవసాయాభివృద్ధికి దోహదం చేస్తాయని చెప్పినా, గోదావరి పరివాహక ప్రాంతంలోని అడవులు, నదీ తీరాల్లో తరతరాలుగా నివసిస్తున్న వేలాది ఆదివాసి కుటుంబాలు నిర్వాసితులవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# అమెరికాను భయపెడుతున్న 'మస్కిటో ఫ్లీట్'

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతానికి పంపినా.. అవి హర్మూజ్ వైపు వచ్చేందుకు తటపటాయిస్తున్నాయి. మరోవైపు ఐఆర్జీసీ మాత్రం అమెరికా నౌకలు ఎప్పుడు వచ్చినా అభ్యంతరం లేదని.. వాటికి తగిన సమాధానం చెబుతామని ప్రకటించింది. అగ్రదేశాల రక్షణ వ్యవస్థలను అలసిపోయేలా చేసే ఆయుధాలతో ఇరాన్ దళాలు హర్మూజ్ వద్ద సిద్ధంగా ఇరాన్ చిన్నపాటి ఫాస్ట్ బోట్స్ ఇప్పటి వరకు యుద్ధంలో ఎటువంటి ప్రభావం చూపలేదు. కానీ సముద్ర దిగ్బంధ వ్యూహంలో 'మస్కిటో ఫ్లీట్' గా పిలిచే ఈ చిన్న పడవలదే కీలకపాత్ర. దాదాపు 10 టన్నుల బరువుతో ఉండే ఈ రకం ఫాస్ట్ బోట్స్ 1,500 వరకు ఇరాన్ ఐఆర్జీసీ నేవీ వద్ద ఉన్నాయి. టెహ్రాన్కు చెందిన భారీ నౌకలను ధ్వంసం చేశామని సంబరపడుతున్న అమెరికాకు ఇవి షాకిస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధంలో పీటీ బోట్ల వ్యూహాలను నేటి ఆధునిక యాంటీ షిప్ మిసైల్ బోట్లతో సమ్మిళితం చేసి ఇరాన్ వాడుతోంది. ఈ తరహా బోట్లు 300 వరకు ఉన్నట్లు అంచనా. నాసర్, కౌసర్ వంటి షార్ట్ రేంజి సూపర్ సోనిక్ గైడెడ్ క్షిపణులను వీటిపై అమర్చి వాడుతున్నారు. వీటితోపాటు తీర ప్రాంతాల నుంచి ప్రయోగించేలా ఘదెర్, జాఫర్, అబు మహదీ వంటి క్షిపణులున్నాయి. ఈ పడవలు కేవలం 50 లేదా 110 నాట్స్ వేగంతో ప్రయాణించగలవు.


సముద్రంపై చురుగ్గా కదలగలవు. గుంపుగా ఈ చిన్నబోట్లు దాడి చేస్తే.. భారీ యుద్ధ నౌకల టార్గెటింగ్ వ్యవస్థలు కూడా సమస్యలను ఎదుర్కొంటాయి. కొన్నాళ్ల క్రితం హర్మూజ్లో జరిగిన యుద్ధ విన్యాసాల్లో 40 బోట్లు పాల్గొన్నాయి. వాస్తవానికి ఈ జలసంధి ఇరుగ్గా ఉండటంతో పెద్ద నౌకలు వేగంగా అవసరమైన దిక్కుకు మళ్లే అవకాశాలు లేవు. దీంతో అవి చిన్న బోట్ల దాడులకు ఎరగా మారే అవకాశం.

### అడ్వాన్స్డ్ డ్రోన్ల బోట్లతో పెనుముప్పు

టెహ్రాన్ తయారు చేసిన చిన్నపాటి డ్రోన్ బోట్లు చమురు ట్యాంకర్లకు ప్రాణాంతకంగా మారాయి. ఇప్పటికే ట్యాంకర్లపై దాడుల్లో ఇవి పాల్గొన్నాయి. గతంలో ఉక్రెయిన్ కూడా ఇలాంటి బోట్లనే రష్యాపై వాడింది. ఇటీవల జనవరిలో ఐఆర్జీసీ విడుదల చేసిన వీడియోలో ఓ భూగర్భ స్థావరంలో పెద్ద సంఖ్యలో ఈ డ్రోన్బోట్లు ఉన్నాయి.

# అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర అభివృద్ధి

- అభివృద్ధికి అడ్డుపడుతున్న జగన్
- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు
- టిడిపి బిసి నాయకులు,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్




**తిరుపతి ప్రెస్ క్లబ్, మార్చి 12, మనం న్యూస్ :** విదేశీ కంపెనీల పెట్టుబడులతో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమిపాలనలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతుంటే వైసీపీ నాయకులు ఓర్వ లేక జగన్మోహన్ రెడ్డి తన ఎంపీ చే హైకోర్టులో కేసు వేశారని ఇది రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఇలా చేయడం తగదని టిడిపి బిసి నాయకులు,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో వైసీపీ అధ్యక్షుడు, జగన్ మోహన్ రెడ్డి, ఎంపీలు, బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని, అంతర్జాతీయ కంపెనీలకు కేటాయించిన స్థలాలపై తిరుపతి పార్లమెంటు మెంబర్ గురుమూర్తి హైకోర్టును ఆశ్రయించడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే పనిలో భాగమే అన్నారు. వై.వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పత్రిక సమావేశాలలో వాళ్ళ మాట తీరు ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖమంత్రి లోకేష్,నరేంద్ర మోడీ సహకారంతో అనేక సంస్థలు, అంతర్జాతీయ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టి, సంస్థలను స్థాపించడానికి ముందుకొస్తుంటే ఓర్వలేక రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసిపి వాళ్లు కుటిల ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# టిడి పంచగవ్య ఉత్పత్తులను మరింత పెంచుతాం

- ఉత్పత్తుల పంపిణీపై ప్రత్యేక దృష్టి
- టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ. శరత్




**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** టిటిడి పంచగవ్య ఉత్పత్తులను మరింతగా పెంచి, భక్తులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ. శరత్ తెలిపారు. అలిపిరి సమీపంలోని నమామి గోవింద పంచగవ్య ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని ఆయన గురువారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలో దేశీయ ఆవుల మూత్రం, పేడ, పాలు, నెయ్యి, పెరుగుతో సుమారు 15 రకాల పంచగవ్య ఉత్పత్తులను తయారు చేస్తున్నామని చెప్పారు. సహజమైన విధానంలో, భక్తులకు ఉపయోగకరంగా ఉండేలా మరింత నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. పంచగవ్య ఉత్పత్తుల తయారీతో పాటు, ఇండెంట్ ప్రకారం సరఫరా చేయడం మరియు ఉత్పత్తి విస్తరణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. టిటిడి సమాచార కేంద్రాల ద్వారా ఈ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పద్ధతిగా నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. నాసల్ డ్రాప్స్, హెర్బల్ ఫ్లోర్ క్లీనర్, నందిని గొ ఆర్క్, లాగ్స్, చూర్ణం, ధూప్ స్టిక్స్, ధూప్ కోన్స్, విభూది, హెర్బల్ టూత్ పౌడర్, హెర్బల్ ఫేస్ ప్యాక్, హెర్బల్ సోప్, హెర్బల్ షాంపూ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నామని చెప్పారు. కోయంబత్తూరుకు చెందిన ఆశీర్వాద్ ఆయుర్వేద సంస్థ సాంకేతిక సహకారంతో ఈ పంచగవ్య ఉత్పత్తులను టిటిడి తయారు చేస్తోందని చెప్పారు. పంచగవ్య ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తులకు ఎక్కువ డిమాండ్ ఉన్న ఉత్పత్తులను గుర్తించి వాటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీ యూనిట్ను పరిశీలించిన జేఈవో పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో గోశాల డైరెక్టర్ డా. ఎ.వి.ఎన్. శివకుమార్, ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 14 నుండి 21 వరకు శ్రీ తాళ్లపాక అన్నమయ్య 523వ వర్ధంతి ఉత్సవాలు

## మార్చి 14న మెట్లోత్సవం

**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 523వ వర్ధంతి ఉత్సవాలను మార్చి 14 నుండి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఈ ఉత్సవాలు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుమల



నారాయణగిరి ఉద్యానవనం, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం మరియు మహతి కళాక్షేత్రంలో జరుగనున్నాయి. మార్చి 14వ తేదీ ఉదయం 6 గంటలకు తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది.

**మార్చి 15న సంకీర్తన గోష్ఠిగానం**


మార్చి 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానం నిర్వహించనున్నారు. సాహితీ సదస్సులు, భక్తి సంగీత కార్యక్రమాలు, మార్చి 15 నుండి 21వ తేదీ వరకు తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ప్రతి రోజు ఉదయం 10.30 గంటలకు సాహితీ సదస్సులు, సాయంత్రం భక్తి సంగీత కార్యక్రమాలు జరుగనున్నాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం మరియు 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం వేళ ఆధ్యాత్మిక మరియు భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**మహతి కళాక్షేత్రంలో సంగీత సభ**

మార్చి 16 నుండి 18వ తేదీ వరకు తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు ప్రముఖ కళాకారులతో సంగీత సభలు నిర్వహించనున్నారు.

# అలిపిరి వద్ద భక్తుల లగేజి కౌంటర్లు పరిశీలించిన టీటీడీ ఈవో

**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అలిపిరి వద్ద ఏర్పాటు చేసిన లగేజి డిపాజిట్ కౌంటర్ పనితీరును టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర పరిశీలించారు. టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణతో కలిసి గురువారం టిటిడి ఈవో తనిఖీలు నిర్వహించారు. భక్తులు అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళ్లే సమయంలో తమ



లగేజిని కౌంటర్‌లో డిపాజిట్ చేయగా, వాటిని భద్రంగా తిరుమలకు తరలించే విధానంపై అధికారులు ఈవోకు వివరించారు. లగేజి డిపాజిట్ చేసిన వెంటనే ఆటోమేటిక్గా రూపొందే క్యూఆర్ కోడ్తో కూడిన రసీదు భక్తులకు అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ రోజుల్లో సుమారు 6 వేల బ్యాగులు, ప్రత్యేక పర్వదినాల్లో 10 వేల వరకు బ్యాగులు తిరుమలకు భద్రంగా రవాణా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. అనంతరం ఈవో లగేజి కౌంటర్లో ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అలిపిరి ఏవిఎస్వో రమేష్ కృష్ణన్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ఉత్తేజాన్ని రెట్టింపు చేసేది 'బ్యాండ్ మేళం'

- శ్రీరామనవమి రోజున బ్యాండ్ మేళం చిత్రం రిలీజ్
- చిత్ర నిర్మాత కోన వెంకట్



**తిరుపతి, మార్చి 12, మనం న్యూస్ :** యువత ఉత్తేజాన్ని మరింత రెట్టింపు చేసే చిత్రం బ్యాండ్ మేళం అని ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్లో బ్యాండ్ మేళం చిత్ర బృంధం నిర్వహించిన సమావేశం లో నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ గత 15 రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా తిరుపతికి విచ్చేసి కాణిపాకం వినాయకస్వామి, కాళహస్తి శివయ్య, తిరుమల శ్రీవారిని దర్శించుకున్నామన్నారు. మొదట్లో ఈనెల 13వ తేదీ ఈ చిత్రాన్ని విడుదల చేయాలని అనుకున్న, 26వ తేదీ శ్రీరామనవమిని పురస్కరించుకుని, పండుగనాడు విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. కోర్టు సినిమా ద్వారా హీరో హీరోయిన్ రోషన్ శ్రీదేవి ప్రేక్షకులకు దగ్గరయ్యారని, చాలా కుటుంబాలలో భాగం అయిపోయారని తెలిపారు. ఈ బ్యాండ్ మేళం చిత్రం తెలంగాణ నేపథ్యంలో జరిగే లవ్ స్టోరీ అని, బావ మరదల మధ్య జరిగే సన్నివేశాలు ఎంతో ఆకట్టుకుంటాయన్నారు. యువతకు చదువు లేకపోతే జీవితం లేదనే బాధపడాల్సిన పని లేదని, ప్రపంచంలో విభిన్న అవకాశాలు ఉన్నాయని, వారిలోని సృజనాత్మకతకు పదును పెట్టి ఉన్నతంగా జీవించవచ్చనే పూర్తిని ఈ చిత్రం యువతకు అందిస్తుందన్నారు. పదవ తరగతి జీవితం నుంచి ఈ కథ నడుస్తుందని, ఎమోషన్, రిలేషన్ కు ఏజ్ ఉండదని ఈ చిత్రం ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ఎక్కువమంది నటీనటులు కొత్తవారికి అవకాశం ఇచ్చామని, కొత్త దర్శకుడు సతీష్ ఈ కథ తమకు వివరించినప్పుడు ఎంతో ఎగ్జైట్ కు గురయ్యామని, అందులో 50% ప్రేక్షకులను మెప్పించగలిగితే సూపర్ హిట్ తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 26వ తేదీ శ్రీరామనవమి సందర్భంగా విడుదల చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో హీరో రోషన్, హీరోయిన్ శ్రీదేవి, చిత్ర బృందం పాల్గొన్నారు.

# పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ

## - మార్చి 15న పుష్పయాగ మహోత్సవం



**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

# అనారోగ్యంతో ఉన్న కార్యకర్తను పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి మార్చి 12:( మనం న్యూస్ ) :** .కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త అడపా అర్జున్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుసుకున్న జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అర్జున్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోకెడ రాజా, కిర్లంపూడి మండల అధ్యక్షుడు సత్యంశెట్టి గణేష్, గ్రామ అధ్యక్షుడు సుంకర రాజు, కాయల మణికంఠ, తుంగపల్లి గోవింద్, ఎర్రంశెట్టి తాతిలు, గెడ్డం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో



**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామివారిని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర గురువారం తిరుపతిలోని శ్రీ పద్మావతి కల్యాణ మండపాల వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం టీటీడీ ఇటీవలి కాలంలో నిర్వహిస్తున్న పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈవో స్వామివారికి వివరించారు. టీటీడీ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాలను స్వామివారు అభినందించి ఆశీస్సులు అందించారు.

# మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్

**గాంధీనగర్, మార్చి 12 మనం న్యూస్ :** ప్రపంచ ఆభరణాల రిటైల్ రంగ రూపును, సమాజాన్ని విస్తృతంగా మార్చడంలో తన దూరదృష్టి గల నాయకత్వం, పోషించిన కీలక తోడ్పాటుకు గుర్తింపుగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్, లోక్మత్ మహారాష్ట్రియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ 2026'లో ప్రతిష్టాత్మకమైన 'బిజినెస్ భూషణ్' అవార్డుతో సత్కరించబడ్డారు. ప్రతిష్టాత్మకమైన గేట్వే ఆఫ్ ఇండియా వద్ద జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ విధాన నిర్ణేతలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార, వినోద రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ , మహారాష్ట్ర




ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే, లోక్మత్ చైర్మన్ విజయ్ దర్డాతో పాటుగా మంత్రులు, అధికారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ గౌరవం అందుకున్న అనంతరం కృతజ్ఞతలు తెలిపిన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, బాధ్యత, సమగ్రత, సమాజానికి శాశ్వత విలువను సృష్టించాలనే నిబద్ధతతో మార్గనిర్దేశం చేయబడి, తాము చేసే ప్రతి పనిలోనూ రాణించడాన్ని కొనసాగిస్తూనే, వాటాదారుల సమిష్టి వృద్ధి సూత్రంపై మా ప్రయాణం ప్రారంభమైనది అని అన్నారు.

# తిరుపతిలో ఘనంగా వైఎస్ఆర్ సీ పి ఆవిర్భావ దినోత్సవం

**తిరుపతి, మార్చి 12, మనం న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావానికి 15 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా తిరుపతి పద్మావతీపురంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. భారీ కేక్ను కట్ చేసి పార్టీ 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా



ప్రత్యేక సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నియోజకవర్గం ఇంచార్జి భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిన నాయకుడని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అలాగే తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, సామాన్య భక్తులను పట్టించుకోకుండా వీఐపీ సేవలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఇందులో మేయర్ డాక్టర్ శిరీష , నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.



# పిహెచ్సి బెండమూర్లంకలో హెచ్‌పివీ టీకా కార్యక్రమం ప్రారంభం:

**అల్లవరం మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి :** అల్లవరం మండలం బెండమూర్లంక గ్రామంలో హెచ్పీవీ హెచ్ పి వి. టీకా కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధ్యక్షులు ఇళ్ళ శేషగిరిరావు , వైస్ ఎంపీపీ ముత్యాల రామకృష్ణ , బెండమూర్లంక సర్పంచ్ బర్రె సీతారత్నం కొమరిగిరిపట్నం సర్పంచ్ ఆర్. విజయలక్ష్మి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. సూర్య నాగేష్ 14 సంవత్సరాల బాలికలు మరియు వారి తల్లిదండ్రులకు సర్వైకల్ క్యాన్సర్ నివారణలో హెచ్పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.ఎల్.వి. రంగనాథ్ , స్టాఫ్ నర్స్ ప్రసన్న కుమారి ఫార్మసిస్ట్ పుష్ప సత్య , ల్యాబ్ టెక్నీషియన్ స్వామి హెల్త్ అసిస్టెంట్లు వినయ్, ప్రసాద్, అలాగే సమీప ప్రాంతాల ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైద్య సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించరు.

# శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్లెట్ ఆవిష్కరించిన టిటిడి ఈవో

**తిరుపతి,మార్చి 12, మనం న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్లెట్ను టిటిడి ఈవో ముద్దాడ రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. తిరుపతిలోని వారి నివాస గృహంలోని ఈవో చాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్ద



సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఈవో కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు టిటిడి ఈవో కు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ సిబ్బంది , అర్చకులు పాల్గొన్నారు.

## ఇదేమి పండగరా...?

వసంతం విచ్చేసిన వేళ
ప్రకృతి పర్వాలను వొళ్లంతా నింపుకొని
సీతాకోకచిలుకల్లా ఎగరాలనే కోరికతో
రంగుల ప్రపంచాన్ని కలలు కనే పండగ

కాముని దహనాలు
చమ్మకేళీల హోళీల
వరుసైన వారిపై సరసపు పాటలతో
రంగులహోళీ ఆడేటోళ్లం

మురిపంతో మోదుకుపూలుదెచ్చి
దోస్తుగాళ్ళతో కూడి దంచి దంచి
పాత బట్టతో ఒడుపుగా వడగట్టి
రంగు డబ్బాలు నింపుకొని
రంజుగా రంగులాడేటోళ్ళం

మూర్ఖోత్సహాల పుణ్యమంటూ
మట్టసంగా మందు తాగుడు
మర్యాద మరిచి ఊగుడు
బట్టలు చింపుడు, బరిబత్తెల తిరుగుడు

సాంపినీళ్ళతో సన్మానాలు
మురికి నీళ్లతో అభిషేకాలు
కొండొక్కొచో కందెన నూనెలు
ఇదేమి పండగ రా...?
రంగుల పండుగను కాస్త
కోడిగుడ్ల పండగ చేస్తిరి కదరా !

**- డా. ఎడ్ల కల్లేశ్**
9866765126

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**ఈ పేపర్ కోసం https://www.manamepaper.com/ వెబ్‌సైట్‌లో చూడండి**

**- ఎడిటర్**

# రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు. రామకృష్ణరావు 1899 మార్చి 13న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్)లో ప్రాథమిక విద్యను, పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు. బొంబాయి విశ్వవిద్యా లయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు.

1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీదర్‌ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రిక ల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు.

ఆంధ్రోద్యమం,గ్రంథాలయోద్యమం,భూదానోద్యమంలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు.

హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని కారాగారవాసం అనుభవించారు.

1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్దత కల్పించారు.



1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నిక య్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి కోస్తా, రాయలసీమలతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజాఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు.

చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా,దక్షిణ భారత హిందీ ప్రచారసభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా, ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గులకు తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది.

మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్మృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి.

పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండిత రాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారద స్తుతి, గౌరీ స్తుతి, వాణీ స్తుతి, లక్ష్మీ స్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం-మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, నర్మద్గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వాఙ్మయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు.

ఆయనకు1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న మరణించారు.

**మార్చి 13... బూర్గుల రామకృష్ణారావు జయంతి**

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# అంతరాయమా..వ్యూహంలో డొల్లతనమా?



భారతదేశం ప్రస్తుతం ఒక సందిగ్ధంలో ఉంది. ఒకవైపు ప్రపంచ శక్తిగా ఎదగాలనే ఆకాంక్ష, మరోవైపు ఒక చిన్న అంతర్జాతీయ కుదుపుకే తలకిందులయ్యే ఇంధన భద్రత. పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడమే ఆలస్యం, భారతీయుడి వంటింట్లో మంట పుడుతోంది. ఎల్పీజీ సరఫరాలో ఏర్పడిన తాజా అంతరాయం కేవలం ఒక సాంకేతిక లోపం కాదు. అది మన దేశ ఇంధన వ్యూహాల్లోని డొల్లతనం.

ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వల్ల 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' మూతపడటం భారతదేశానికి ఒక హెచ్చరిక. మన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడటం వల్ల, సముద్ర మార్గాల్లో చిన్న అలజడి వచ్చినా సరఫరా ఆగిపోతోంది. ఇరాన్ తన వద్ద ఆరు నెలలకు పైగా యుద్ధం చేసే సత్తా ఉందని ప్రకటించడం మనల్ని మరింత ఆందోళనకు గురిచేస్తోంది. మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక ఇప్పటికే ఇంధనం లేక అంధకారంలో కూరుకుపోయాయి. భారత్ ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ గ్యాస్ నిల్వలు లేకపోతే ఆ ఆర్థిక బలం కూడా నిస్సహాయంగానే మిగిలిపోతుంది.

### ప్రత్యామ్నాయాలు ఎంతవరకు?

ప్రభుత్వం ఎల్పీజీ ఉత్పత్తిని 25 శాతం పెంచామని, అమెరికా వంటి దేశాల నుండి దిగుమతులను పెంచుతున్నామని చెబుతోంది. ఇక్కడ ఒక కీలకమైన వాస్తవాన్ని మనం గమనించాలి: అమెరికా నుండి మనం చేసుకున్న ఒప్పందం ప్రకారం దాదాపు 2.2 మిలియన్ టన్నుల ఎల్పీజీని దిగుమతి చేసుకుంటున్నాం. ఇది మన మొత్తం ఎల్పీజీ దిగుమతులలో సుమారు 10 శాతం, అంటే దేశపు మొత్తం ఎల్పీజీ డిమాండ్‌లో కేవలం 6 శాతం మాత్రమే.

ఈ 6 శాతం దిగుమతులు దీర్ఘకాలికంగా మనకు అండగా నిలిచినా, వీటిని అమెరికా నుండి మన ఓడరేవులకు తీసుకురావడానికి 45 రోజులు పడుతుంది. గల్ఫ్ దేశాల నుండి కేవలం కొద్ది రోజుల్లోనే వచ్చే సరఫరాతో పోలిస్తే, ఇది ఏమాత్రం తక్షణ పరిష్కారం కాదు. ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు కేవలం భవిష్యత్తు కోసం మాత్రమే తప్ప, ప్రస్తుత 'గ్యాస్ కటకట'ను వెంటనే పరిష్కరించేవి కావు.

వ్యూహాత్మక నిల్వల లోపం మన దగ్గర పెట్రోలియం నిల్వలకు ఉన్నట్టుగా, ఎల్పీజీ కోసం భారీ స్థాయిలో 'స్ట్రాటజిక్ రిజర్వ్స్' లేవు. ప్రస్తుతం ఉన్న 25-30 రోజుల నిల్వలు ఒక సుదీర్ఘ యుద్ధాన్ని తట్టుకోవడానికి ఏమాత్రం సరిపోవు. యుద్ధం ముదిరితే, సరఫరా పూర్తిగా ఆగిపోతే, ఎదురయ్యే అతి దారుణమైన పరిస్థితి గురించి ఆలోచిస్తే వెన్నులో వణుకు పుడుతుంది. హోటళ్లు మూతపడటం, రవాణా నిలిచిపోవడం, చివరకు



గృహాల్లో కట్టెల పొయ్యిల వైపు మళ్లాల్సి రావడం వంటి పరిస్థితులు సంభవించవచ్చు. దేశంలో కొన్ని చోట్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయి కూడా.

### ప్రభుత్వ చర్యలు పరిష్కారమా? తాత్కాలిక ఉపశమనమా?

ప్రభుత్వం బుకింగ్ గడువును 21 రోజుల నుండి 25 రోజులకు పెంచడం, కమర్షియల్ సప్లై నిలిపివేయడం వంటి నిర్ణయాలు కేవలం 'రేషనింగ్' మాత్రమే. అంటే ఉన్న కొద్దిపాటి గ్యాస్ను ఎక్కువ రోజులు లాగడానికి చేస్తున్న ప్రయత్నం. ఇది దీర్ఘకాలిక పరిష్కారం కాదు. ఈ నిబంధనలు బ్లాక్ మార్కెట్ కు రాజమార్గం వేస్తున్నాయి. గృహ అవసరాలకు వాడే సిలిండర్లు దొడ్డిదారిన వ్యాపార సంస్థలకు చేరుతుండటం, సామాన్యుడు రెట్టింపు ధర చెల్లించి బ్లాక్‌లో కొనుక్కోవాల్సి రావడం ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.

### ప్రత్యామ్నాయమే శరణ్యం

ఈ సంక్షోభం మనకు ఒక పాఠం నేర్పుతోంది. ఇకపై గ్యాస్ సిలిండర్‌పై పూర్తి భారం వేయడం క్షేమం కాదు. ప్రతి ఇల్లు ఇండక్షన్ స్టవ్లు లేదా సోలార్ కుక్కర్ల వంటి ప్రత్యామ్నాయాలను సిద్ధం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలి. బ్లాక్ మార్కెట్ పై ఉక్కుపాదం మోపాలి.

వంటింట్లో మంట ఆరిపోకముందే, ప్రభుత్వం ఇంధన భద్రతపై కఠినమైన, స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలి. లేదంటే, అంతర్జాతీయ రాజకీయాల చదరంగంలో సామాన్యుడి ఆకలి కేకలు బలికావడం ఖాయం.

### తెలంగాణ ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు

బ్లాక్ మార్కెట్ నియంత్రణ: సివిల్ సప్లై శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా పెట్టి, అక్రమా లకు పాల్పడే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు: గ్యాస్ సరఫరాను పర్య వేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వాణిజ్య సంస్థల్లో డొమెస్టిక్ సిలిండర్ల వాడకాన్ని అరికట్టాలి. గ్యాస్ ఏజెన్సీల వద్ద నిల్వల వివరాలను ప్రజలకు తెలిసేలా డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలి.

### ముగింపు

ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రిత్వ శాఖ చెప్పిన 'ఆల్ ఈజ్ వెల్' మాటలు ప్రజల్లో భయాం దోళనలు తగ్గించడానికి పనికిరావచ్చు కానీ, ఖాళీ సిలిండర్లను నింపలేవు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలి. అలాగే, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే,ఈ 'వంటింటి మంట' చివరకు ప్రభుత్వ పీఠాన్ని తాకినా ఆశ్చర్య పోనక్కర్లేదు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా పాలకులు దృష్టి సారించడం అవసరం.

**- ఉప్పరి అభిషేక్ పటేల్**
9133199333

# 'డిజిటల్' రాజకీయం



ఇరవై ఒకటవ శతాబ్దంలో ప్రపంచ రాజకీయాల గమ్యాన్ని శాసిస్తున్న అతిపెద్ద శక్తి డిజిటల్ విప్లవం. ఒకప్పుడు రాజకీయ ప్రచారం అంటే బహిరంగ సభలు, భారీ ర్యాలీలు, గోడ పత్రికలకే పరిమితమయ్యేది. కానీ, నేడు ప్రతి పౌరుడి చేతిలో ఉన్న మొబైల్ ఫోన్ స్క్రీన్ ప్రధాన రాజకీయ వేదికగా మారింది. గ్లోబల్ డిజిటల్ రిపోర్ట్ గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమ వినియోగ దారుల సంఖ్య 5.04 బిలియన్ల మైలురాయిని దాటింది. సగటున ప్రతి వ్యక్తి రోజుకు కనీసం 2 గంటల 23 నిమిషాల సమయాన్ని ఈ వేదికలపైనే గడుపుతున్నాడు. ప్రజల మెదళ్లను ప్రభావితం చేసేందుకు, వారి ఆలోచనా ధోరణిని మార్చేందుకు కార్పొరేట్ శక్తులు, రాజకీయ పార్టీలు వేల కోట్ల రూపా యల వ్యయంతో డిజిటల్ ప్రచారాలను ముమ్మరం చేస్తున్నాయి.




సామాజిక మాధ్యమాల ప్రభావం వెనుక పని చేస్తున్న అదృశ్య 'సాంకేతిక నియమావళి' ప్రతి వినియోగదారుడి వ్యక్తిగత అభిరుచులను నిరంతరం వేగు చూస్తోంది. మనం ఏ వార్తను ఆసక్తిగా చదువుతాం, ఏ వీడి యోను ఇష్టపడతాం అనే అంశా లను కృత్రిమ మేధస్సు విశ్లేషి స్తుంది. దీని ఆధారంగా మనకు కేవలం మనకు నచ్చిన పక్షం వార్తలే పదే పదే కనిపించేలా వ్యవస్థను రూపొందించారు. దీనినే మేధావులు ఎకో చాంబర్ ప్రభావం అని పిలుస్తారు. అంటే, ఒకే రకమైన భావజాలం పదే పదే వినబడటం వల్ల సామాన్యులు దాన్నే పరమ సత్యమని నమ్మే ప్రమాదం పొంచి ఉంది. ప్యూ రీసెర్చ్ సెంటర్ అధ్యయనం ప్రకారం, సోషల్ మీడియా వాడే వారిలో సుమారు 64 శాతం మందికి భిన్నమైన లేదా విరుద్ధమైన అభిప్రాయాలు అసలు చేరడం లేదని తేలింది. ఈ ధోరణి వల్ల సమాజంలో సహనం తగ్గిపోవడమే కాకుండా, రాజకీయ విభజన రేఖలు మరింత ముదురుతున్నాయి.

సోషల్ మీడియా ద్వారా రాజకీయాలను ఎలా తారుమారు చేయవచ్చో 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలు ప్రపంచానికి కళ్లకు కట్టినట్లు చూపాయి. ఆ సమయంలో రష్యాకు చెందిన 'ఇంటర్నెట్ రీసెర్చ్ ఏజెన్సీ' వేల సంఖ్యలో నకిలీ ఖాతాలను సృష్టించి, తప్పుడు సమాచారంతో ఓటర్లను తప్పుదోవ పట్టించిందని అమెరికా నిఘా సంస్థల విచారణలో వెల్లడైంది. కేవలం 1,25,000 డాలర్ల స్వల్ప ప్రకటనల ఖర్చుతో సుమారు 12.6 కోట్ల మంది ఓటర్ల ఆలోచనలను ప్రభావితం చేయగలిగారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలు కేవలం ఓటింగ్ బూత్‌లలోనే కాదు, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి టైమ్‌లైన్లలో కూడా జరుగుతాయనే చేదు నిజాన్ని ఈ సంఘటన ప్రపంచానికి రుచి చూపింది. సామాజిక మాధ్యమాలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాదు, అవి రాజకీయ అధికార మార్పిడికి వినియోగించే ప్రచ్ఛన్న యుద్ధ సామాగ్రిగా మారిపోయాయి. 2018లో వెలుగులోకి వచ్చిన కేంబ్రిడ్జ్ అనలిటికా కుంభకోణం డిజిటల్ యుగంలో పౌరుల వ్యక్తిగత గోప్యత ఎంత ప్రమాదంలో ఉందో చాటిచెప్పింది. సుమారు 8.7 కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల డేటాను వారి అనుమతి లేకుండానే సేకరించి, వారి మానసిక స్థితిగతులను విశ్లేషించారని రుజువైంది. మన ఫోన్ లోని డేటా మనకే తెలియకుండా మనకు వ్యతిరేకంగా ఎలా వాడబడుతుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యుల డేటా ఆధారంగా రాజకీయ పార్టీలు ఓటర్ల మనోభావాలను నియంత్రించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.

సామాజిక మాధ్యమాల ప్రభావం ఒకవైపు ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఊపిరిపోస్తే, మరోవైపు విద్వేష అగ్నిని రగిలిస్తోంది. 2011లో ట్యునీషియా, ఈజిప్ట్ దేశాల్లో యువత సోషల్ మీడియా వేదికగా సంఘటితమై దశాబ్దాల నియంతృత్వ పాలనను కూల్చేశారు, దీనినే 'అరబ్ స్ప్రింగ్'గా పిలుస్తారు. అయితే, ఇదే సాధనం మయ న్మార్‌లో భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనకు కారణమైంది. అక్కడ ఫేస్‌బుక్ ద్వారా వ్యాప్తి చెం దిన ద్వేషపూరిత ప్రచారం సామా జిక ఉద్రిక్తతలకు, హింసకు దారి తీసిందని ఐక్యరాజ్యసమితి దర్యాప్తు సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. అంటే, ఇదే సాంకేతికత ఒకచోట స్వేచ్ఛను ఇస్తుంటే, మరోచోట మారణహోమానికి కారణమవు తోంది. ఈ నేపథ్యంలోనే టెక్ దిగ్గజాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతు న్నాయి. యూరోపియన్ యూనియన్ 'డిజిటల్ సర్వీసెస్ యాక్ట్' ద్వారా, ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ చారిత్రాత్మక బిల్లును ఆమోదించడం ఇందులోని తీవ్రతను సూచిస్తోంది.

భారతదేశంలో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. గత దశాబ్ద కాలంలో ప్రతి రాజకీయ పార్టీ తనకంటూ ఒక బలమైన ఐటీ విభాగాన్ని ఏర్పాటు చేసుకుంది. వేలాది మంది పెయిడ్ కార్య కర్తలు నిరంతరం పోస్టులు, వీడియోలు, ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్‌ల ద్వారా ప్రజల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నారు. అయితే ఈ ప్రక్రియలో వాస్తవాల కంటే అవాస్తవాలు, డీప్ ఫేక్ వీడియోలు, ద్వేషపూరిత ప్రసంగాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. దీనిని అరికట్టడానికి భారత ప్రభుత్వం 2021లో ఐటీ నిబంధనలను సవరించి, సామాజిక మాధ్యమ వేదికలపై బాధ్యతను పెంచింది. ప్రతి సమాచారాన్ని పంచుకునే ముందు దాని నిజానిజాలను నిర్ధరించుకోవాలి. నియంత్రణ పేరుతో భావప్రకటనా స్వేచ్ఛను హరించ కుండా పారదర్శకమైన చట్టాలను అమలు చేయాలి. 'లైక్' చేసే ముందు ఆలో చించండి, 'షేర్' చేసే ముందు వాస్తవాన్ని గుర్తించండి. వినియోగదారుల బాధ్యత, పారదర్శకత కలిసినప్పుడే డిజిటల్ ప్రపంచం ప్రజాస్వామ్యానికి నిజమైన బలమవుతుంది.

**- ఫీరోజ్ ఖాన్**
9640466464

# మూడో ప్రపంచ యుద్ధంగా మారనుందా?



నేటి ప్రపంచం యుద్ధ క్షేత్రంగా మారుతుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కొనసాగుతుండగానే, పశ్చి మాసియాలో ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న యుద్ధం ప్రపంచాన్ని మూడో ప్రపంచ యుద్ధం వైపు నడిపిస్తాయా అనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు అగ్రరాజ్యం అమెరికా తన ఆధిపత్యాన్ని కాపాడుకోవాలని చూస్తుంటే, మరోవైపు ప్రాంతీయ శక్తిగా ఇరాన్ తన ఉనికి కోసం పోరాడుతోంది. ఈ రెండు దేశాల మధ్య ఘర్షణ కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలను, భవిష్యత్తు ఆర్థిక కారిడార్ల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది.

అమెరికా మరియు దాని మిత్రదేశాలు ఇరాన్ తన అణు కేంద్రాల్లో యురేనియంను అధిక స్థాయిలో శుద్ధి చేస్తోందని, ఇది అణుబాంబు తయారీకి దారితీస్తుందని ఆరోపిస్తున్నాయి.

ఇరాన్ పదేపదే ఇజ్రాయెల్ ఉనికిని వ్యతిరేకించడం,ఆ దేశంపై దాడులకు మద్దతు ఇవ్వడం అమెరికాకు ఆగ్రహం కలిగిస్తోంది. ఇజ్రాయెల్ రక్షణ కోసం అమెరికా ఇరాన్‌ను నియంత్రించాలనుకుంటోంది. ఇరాన్ నేరుగా యుద్ధం చేయ కుండా,ఇతర దేశాల్లోని సాయుధ గ్రూపులకు మద్దతు ఇస్తుంది.

లెబనాన్‌లోని హిజ్బుల్లా, గాజాలోని హమాస్, యెమెన్ లోని హౌతీలు మరియు ఇరాక్‌లోని షియా మిలి టంట్లకు ఇరాన్ ఆయుధాలు,నిధులు సమకూరుస్తోంది.ఈ గ్రూపులు అమెరికా స్థావరాలపై, వాణిజ్య నౌకలపై దాడులు చేయడం యుద్ధానికి ప్రధాన కారణం. పశ్చిమాసియాలో సౌదీ అరే బియా (సున్నీ దేశం) మరియు ఇరాన్ (షియా దేశం) మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. అమెరికా సౌదీ అరేబియాకు మద్దతుగా నిలుస్తూ, ఇరాన్ తన ప్రభావాన్ని పెంచుకోకుండా అడ్డుకుంటుంది. ఇరాన్ యొక్క బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ ఈ ప్రాంతంలోని ఇతర దేశాలకు ముప్పుగా అమెరికా భావిస్తోంది.

అమెరికా ఇరాన్‌పై కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధించడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ అంతర్జాతీయ చమురు రవాణా మార్గమైన హార్ముజ్ జలసంధిని అడ్డుకోవడం లేదా వాణిజ్య నౌకలపై దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతోంది.

చరిత్రలో ప్రపంచ యుద్ధాలు ఎప్పుడూ దేశాల మధ్య ఉన్న రహస్య కూటముల వల్లే ఏర్పడ్డాయి. నేడు కూడా అటువంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఒకవైపు అమెరికా, ఇజ్రాయెల్, మరియు నాటో దేశాలు ఒక కూటమిగా ఉండగా, ఇరాన్ వెనుక రష్యా, చైనా మరియు ఉత్తర కొరియా వంటి శక్తులు నిలబడనున్నాయి. ఇరాన్-రష్యా రక్షణ ఒప్పందాలు, చైనా యొక్క ఆర్థికమద్దతు ఈ సంక్షోభాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నాయి. ఇరాన్ తన 'వ్యూహాత్మక విధానాన్ని' ఉపయోగించి హమాస్,హిజ్బుల్లా,హౌతీల ద్వారా అమెరికా-ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేస్తోంది. దీనివల్ల అమెరికా నేరుగా ఇరాన్‌పై దాడి చేస్తుంది. అది రష్యా-చైనా జోక్యానికి దారి తీసి ప్రపంచ యుద్ధంగా మారే ప్రమాదం ఉంది.

ప్రపంచ శాంతిని కాపాడటమే పరమావధిగా ఏర్పడిన ఐక్యరాజ్యసమితి, నేడు పశ్చిమాసియా సంక్షోభంలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. భద్రతా మండలిలోని ఐదు శాశ్వత దేశాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం ఈ సంస్థను బలహీనపరుస్తోంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా వచ్చే తీర్మా నాలను అమెరికా, ఇరాన్‌కు అనుకూలంగా ఉండే చర్యలను రష్యా/చైనా వీటో చేస్తున్నాయి. దీనివల్ల యుఎన్ కేవలం 'చర్చావేదిక'గా మిగిలిపోయింది తప్ప, శాంతి స్థాపనలో విఫ లమవుతోంది. 1945నాటి భౌగోళిక పరిస్థితులకు అను గుణంగా ఉన్న యుఎన్ నిర్మాణం, నేటి బహుళ ధ్రువ ప్రపం చానికి సరిపోవడం లేదు. భారత్‌వంటి దేశాలకు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించకపోవడం వల్ల అంత ర్జాతీయ నిర్ణయాల్లో ప్రజాస్వామ్య లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

జి-20 శిఖరాగ్ర సదస్సులో భారత్ ప్రతిపాదించిన ఐ ఎమ్ఇసి ప్రాజెక్టు, ప్రపంచ వాణిజ్య గమనాన్ని మార్చే ఒక చారిత్రక అడుగు. కానీ, ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు దీనికి పెను సవాలుగా మారాయి. భారత్ నుండి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, జోర్డాన్, ఇజ్రాయెల్ మీదుగా యూరప్‌నకు సాగే ఈ రవాణా మార్గం చైనా యొక్క 'బెల్ట్ అండ్ రోడ్'కు ప్రత్యామ్నాయం. యుద్ధం వల్ల ఈ కారిడార్ ప్రయాణించే ప్రాంతాలు యుద్ధ క్షేత్రాలుగా మారుతాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ మరియు అరబ్ దేశాల మధ్య శాంతి లేకపోతే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కడం అసాధ్యం. ఇది భారత్ భవిష్యత్తు ఆర్థిక ప్రగతికి పెద్ద అడ్డంకి. భారతదేశానికి ఇటు ఇరాన్ చారిత్రక మిత్ర దేశం, అటు అమెరికా వ్యూహాత్మక భాగస్వామి. భారత్ తన చమురు అవసరాల్లో 85% దిగుమతులపైనే ఆధారపడుతుంది.యుద్ధం జరిగితే పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉంది. పశ్చిమా సియాలో ఉన్న కోటి మంది భారతీయుల భద్రత ప్రభు త్వానికి అతిపెద్ద సవాలు. ఇరాన్లో భారత్ అభివృద్ధి చేస్తున్న చాబహార్ ఓడరేవు భవిష్యత్తు కూడా ఈ ఉద్రిక్తతలపైనే ఆధారపడి ఉంది.

మూడో ప్రపంచ యుద్ధం రావడానికి అవకాశాలు ఉన్నప్పటికీ, కొన్ని అంశాలు దీనిని అడ్డుకోవచ్చు. అణు యుద్ధం జరిగితే విజేతలు ఉండరన్న స్పృహ అగ్రరాజ్యాలను వెనక్కి తగ్గిస్తోంది. నేటి ప్రపంచంలో ఏ దేశం ఒంటరి కాదు. యుద్ధం జరిగితే అమెరికా మరియు చైనా ఆర్థిక వ్యవస్థలు కూడా కుప్పకూలుతాయి. ఇరాన్-అమెరికా మధ్య రాజుకున్న చిచ్చు మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీయకుండా చూడా ల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపై ఉంది. ఐక్యరాజ్య సమితి తన బలహీనతలను వీడి, క్రియాశీలక పాత్ర పోషిం చాలి. భారతదేశం తన 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి'ని ఉపయోగించి, అటు అమెరికాను ఇటు ఇరాన్‌ను శాంతి మార్గంలోకి తీసుకురావడానికి మధ్యవర్తిత్వం వహించాలి. అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి యుద్ధం ఒక శాపం. శాంతి మాత్రమే ఏకైక మార్గం.

**- జుర్రు నారాయణ యాదవ్**
9494019270

# పోడూరు పెద్దపేటలో శ్రీరామాలయం పునరుద్ధరణ

- ఘనంగా విగ్రహాల పునఃప్రతిష్ట
- శ్రీరామలయం పునః ప్రతిష్టించిన రుద్రరాజు బంగార్రాజు శ్రీదేవి దంపతులు

పోడూరు, మార్చి 12 మనం న్యూస్ః ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముడు హిందూ సంప్రదాయంలో శ్రీరాముడు ధర్మస్వరూపుడిగా భావించబడతాడు.అయోధ్యపతి, రఘువంశ తిలకుడు, రఘునందనుడు, రామచంద్రుడు, సీతారాముడు, కోదండరాముడు, రఘురాముడు వంటి అనేక నామాలతో భక్తుల హృదయాల్లో ఆయన స్థానం సంపాదించాడు. సత్యం, ధర్మం, నీతి, కర్తవ్యనిష్ఠలకు ఆదర్శంగా నిలిచిన శ్రీరాముడు కోట్లాది మంది భక్తులకు ఆరాధ్యదైవంగా పూజింపబడుతున్నాడు.ఆయన నామస్మరణతో కష్టాలు తొలగి శాంతి, సౌఖ్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు పెద్దపేటలో సుమారు 76 సంవత్సరాల క్రితం (1950లో) నిర్మితమైన శ్రీరామాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి పొందింది.

కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామంలో భక్తుల్లో ఆందోళన నెలకొంది.పరిస్థితిని గమనించిన గ్రామ పెద్దలు నందమూరి కన్నమరాజు, గెడ్డం భాస్కరరావు, కాకర వెంకటేశ్వరరావు, గంటా లాల్బాబు తదితరులు కలిసి ఆలయ పునరుద్ధరణకు కృషి చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో వారు రుద్రరాజు



విశ్వనాథరాజు (లేటు)లక్ష్మీ దంపతుల ద్వితీయ కుమారుడు రుద్రరాజు బంగార్రాజు (బంగారం) ను కలిసి ఆలయాన్ని బాగు చేయవలసిందిగా కోరారు.కాగా శ్రీరాముడిపై అపారమైన భక్తి కలిగిన రుద్రరాజు బంగార్రాజు (బంగారం) శ్రీదేవి దంపతులు వెంటనే మంచి మనస్సు తో స్పందించి ఆలయాన్ని సుందరంగా పునరుద్ధరింపజేశారు. ప్రత్యేకంగా తయారు చేయించిన శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి రాతి విగ్రహాలను గురువారం పోడూరు గ్రామంలో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపుగా పోడూరు పెద్దపేట శ్రీరామాలయం కి తీసుకువచ్చి, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయంలో పునఃప్రతిష్ఠించారు.

## భక్తితో ముందుకొచ్చిన బంగార్రాజు శ్రీదేవి దంపతులు

శ్రీరాముడిపై అచంచలమైన భక్తి కలిగిన రుద్రరాజు బంగార్రాజు (బంగారం) శ్రీదేవి దంపతులు ఆలయ పునరుద్ధరణకు ముందుకు రావడం గ్రామస్థుల ప్రశంసలను అందుకుంది. ఆలయాన్ని శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దించి భక్తులకు దర్శనయోగ్యంగా మార్చారు. విగ్రహాల పునఃప్రతిష్ఠ అనంతరం భక్తిశ్రద్ధలతో శ్రీరాముని కల్యాణోత్సవాన్ని నిర్వహించి, స్వామివారికి రుద్రరాజు బంగార్రాజు కుటుంబసభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు.వారి సేవా భావం, భక్తి గ్రామంలో ఆదర్శంగా నిలిచిందని గ్రామస్తులువురు పేర్కొన్నారు. తగనంతరం రుద్రరాజు బంగారురాజు శ్రీదేవి దంపతులను, వారి కుటుంబ సభ్యులను వేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణరాజు, చేకూరి సూరిబాబు, రుద్రరాజు రవిరాజు,రంగరాజు, సీతదేవి, పసుమర్తి మణి, కేత శ్రీను, ఉనికుల గాంధి, రాయుడు నాగరాజు, తోలేటి వేణు, పోడూరి సాయిబాబా,గంటా నాగరాజు, పి.ప్రసాద్, గంటా భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత - అభివృద్ధి బాటలో తుని నియోజకవర్గం




- ప్రభుత్వ విప్ యనమల దివ్య

తుని, మార్చి 12 , మనం న్యూస్: తుని నియోజకవర్గాన్ని ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధ్యాత్మికత మరియు విద్యా విలువల కలయికతో రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే యనమల దివ్య ఆకాంక్షించారు. తుని బ్యాంక్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్లతో కలిసి ఆమె ఘనంగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా 16, 23, 24, 26, 27 వార్డుల ప్రజల నుండి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించడమే కాకుండా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, హౌసింగ్, రేషన్ కార్డులకు సంబంధించి అందిన వందలాది దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నియోజకవర్గంలో ఆధ్యాత్మిక విలువల పెంపునకు పెద్దపీట వేస్తూ, రామకృష్ణ కాలనీ మరియు కొత్తపేటలో రామాలయాల నిర్మాణానికి వచ్చిన విన్నపాలపై ఆమె సానుకూలంగా స్పందించారు. టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలో 60 ఆలయాల పునరుద్ధరణ పనులు సాగుతున్నాయని, రెండో విడతలో మరిన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, సీనియర్ నాయకులు మోతుకూరి వెంకటేష్, కుసుమంచి సత్యనారాయణ, గవర కార్పోరేషన్ డైరెక్టర్ మల్ల గణేష్, టౌన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి సూరంపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# బాలార్జున'ను సత్కరించిన కిమ్స్ అధినేత చైతన్య రాజు

అమలాపురం, మార్చి 12 మనం న్యూస్ః మూడవ ప్రపంచ మహాసభలు విజయవంతంగా జరిగిన సందర్భంగా సృజనాత్మక పోటీలలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించి సభల విజయవంతంలో భాగస్వాములైన కవి వక్త వ్యాఖ్యాత వ్యాసకర్త తెలుగు భాషోపాధ్యాయులు బాలార్జున సత్యనారాయణను కిమ్స్ అధినేత గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం కులపతి కలిదిండి వీర వెంకట సత్యనారాయణ రాజు చైతన్య రాజు, కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె రవి కిరణ్ వర్మ ఘనంగా సత్కరించి అభినందించారు.తెలుగు వెలుగులను దశ దిశలా ప్రసరింపచేస్తూ తెలుగుకి పూర్వవైభవాన్ని తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఒడిస్సా రాష్ట్రాల గవర్నర్లు ,ప్రముఖులు విచ్చేసిన ఈ మహాసభలలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వం ఏకపాత్రాభినయం మండల



విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు బాలార్జున అందిస్తున్న సేవలను గుర్తించి ప్రత్యేకంగా సత్కరించారు. తెలుగు భాష ఉపాధ్యాయుడిగా తెలుగు భాషాభ్యున్నతికి తెలుగు భాషా వికాసానికి విద్యార్థులలో భాషా సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా వచన కవిగా వక్తగా వ్యాఖ్యాతగా ప్రశంసాపత్రాల రచయితగా వ్యాసకర్తగా సభా కార్యక్రమాల నిర్వాహకుడిగా పలు సేవా మహాసభల స్థాయిలో న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించడం కార్యక్రమం నిర్వహణలో భాగస్వాములై సభల విజయవంతానికి తన వంతు కృషి చేసినందుకు ప్రశంసా పత్రము అభినందన జ్ఞాపిక అందించి ఘనంగా బాలార్జునను కిమ్స్ యాజమాన్యం సత్కరించి అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో భాగస్వామ్యం కల్పించినందుకు తెలుగు భాష మహోన్నత యజ్ఞంలో పాల్గొనే అవకాశం కల్పించి సేవలను గుర్తించి సత్కరించి అభినందించినందుకు బాలార్జున, కిమ్స్ అధినేత చైతన్య రాజు ,మేనేజింగ్ డైరెక్టర్ రవికిరణ్ వర్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు లో మెరుగైన పారిశుద్ధ్యం

గొల్లప్రోలు,మార్చి12(మనం ప్రతినిధి): పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షణ చేస్తున్న కమిషనర్. గొల్లప్రోలు పట్టణ పరిధి మెయిన్ రోడ్డు నుంచి పట్టణ శివారు హైవే వరకు. కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిధులతో గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ మెరుగైన పారిశుద్ధ్యం పనులకు శ్రీకారం చుట్టి4..5. రోజుల్లో మెయిన్ రోడ్డుకు విరువైపులా మెరుగైన పారిశుద్ధ్యం పనులు పూర్తి చేయటం జరిగింది అని స్థానిక ప్రజలు నగర పంచాయతీ అధికారుల పైన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.. దీనిలో భాగంగా కమిషనర్ గురువారం పట్టణలో వివిధ వార్డులలో కుళాయిల ద్వారా విడుదలవుతున్న రక్షిత మంచినీటి నమూనాలను పరీక్షించి.పరిశీలించా రు.

# నిరుపేద మహిళకు సహాయం



పోడూరు మార్చి 12 మనం న్యూస్ః వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గం రావిపాడు గ్రామంలో నిరుపేద మహిళకు సహాయం అందించారు. భర్త కేన్సర్తో మరణించడంతో ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న అందే భవాని అనే మహిళకు రెండు కాళ్లు పనిచేయక సరిగా నడవలేని పరిస్థితి ఉంది.ఈ నేపథ్యంలో గొట్టుముక్కల వెంకట లక్ష్మి అందించిన సహకారంతో బియ్యం బస్తా, కిరాణా సరుకులు మరియు రూ.1000 నగదు సహాయం అందించారు. ఈ సహాయాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జోగాడ ఉమామహేశ్వరరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మరియు రావిపాడు పంచాయతీ 7వ వార్డు సభ్యుడు వీరా మల్లికార్జునుడు అందించారు.ఈ సందర్భంగా జోగాడ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం ప్రజల సంక్షేమం కోసం జరిగిన చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే పార్టీ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.తదనంతరం వీరా మల్లికార్జునుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాలతో ఏర్పడిన వైసీపీ ఎప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం నిజమైన సేవ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ అధ్యక్షుడు వడ్డే సంజీవ్ కుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు వాసా జయచంద్రశేఖర్, వాసా వీరభద్రరావు, వాసా సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఆక్వా రైతుల సమావేశం విజయవంతం చేయాలి



- ఏప్రిల్,మే నెలలకు క్రాప్ గ్యాప్ ప్రభుత్వమే ప్రకటించాలి
- కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రైతాంగానికి నేరుగా అందించాలి
- సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

పాలకొల్లు, మార్చి 12,మనం ప్రతినిధిః పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో ఈనెల 22వ తేదీన తులసీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర స్థాయిలో జరిగే ఆక్వా రైతుల సమావేశంకు అత్యధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు కోరారు. పాలకొల్లు ఎస్ఎస్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణ జిల్లాల ఆక్వా రైతు సంఘాల కార్యవర్గ సమావేశంకు గాంధీ భగవాన్ రాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆక్వా రైతులు ప్రాసెసింగ్, ఫీడ్ ప్లాంట్స్ దళారులు చేతిలో తీవ్రంగా నష్టపోతున్నారని వారి భారి నుంచి రైతులను కాపాడాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా క్వాలిటీ సిడ్ ఇచ్చేలాగా ప్రభుత్వమే బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఆక్వా రైతులకు సబ్సిడీ విద్యుత్తు ఇంకా 30 శాతం మందికి రావాలని రైతులందరికీ వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘ నేతలు సుబ్బరాజు, మల్ల రాంబాబు, బోనం చినబాబు, అంగర విజయప్రసాద్, పెన్మెత్స సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొని మాట్లాడారు. అధిక సంఖ్యలో తూర్పు,పశ్చిమ, కృష్ణా జిల్లాల ఆక్వా రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ మహోత్సవం

గొల్లప్రోలు మార్చి.12, మనంప్రతినిధిః గొల్లప్రోలు పట్టణ పరిధి రాయవరం సెంటర్లో దివంగతమాజీ ముఖ్యమం త్రి. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక వైయస్సార్ పార్టీ నాయకు లు.కార్యకర్తలుగురువారం వైయస్సా ర్ పార్టీ.పట్టణఅధ్యక్షుడుమైనం రాజా ఆధ్వర్యంలో 16వ వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
అనంతరం వైయస్సా ర్ పార్టీ.సీనియర్ నాయకుడు జ్యోతుల బీముడు వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు. కాకినాడ జిల్లా వైయస్సార్ పార్టీ కార్యవర్గ సభ్యుడు అంజూరి రాంబాబు అధ్యక్షతన ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి కాకినాడ మాజీఎంపీవంగాగీతకుశుభాకాంక్షలు తెలుపుతూ 16వ వైయస్సార్ పార్టీ ఆవిర్భావ వేడుకలను అంబరాన్ అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు తదుపరి జ్యోతులు బీముడు ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ టపాసులు పేల్చారు ఈ సందర్భంగా పలువురు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వం కాకినాడ మాజీ ఎంపీ వైయస్సార్ పార్టీ పిఠాపురం ఇంచార్జ్ వంగా గీత నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అంతకుముందు వైయస్సార్ పార్టీ పెద్దలు పెత్తందారులు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి కాంచ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ ఎంపీపీలు వంగా గీత అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏలేశ్వరంలో వైసిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏలేశ్వరం, మార్చి, 12:-(మనం న్యూస్ ): కాకినాడ జిల్లా ఏలేశ్వరం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, పార్టీ పట్టణ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు, పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జి ముద్రగడగిరి సూచనలతో ఏలేశ్వరం పట్టణ పార్టీ శ్రేణులతో ఈ కార్యక్రమం చేపట్టమని అన్నారు. రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం తథ్యమని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవిందు, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, జువ్విన వీర్రాజు, వాగు బలరాం, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 7వ వరకూ ఉద్యమి సభ్యత్వ నమోదు పొడిగింపు

- ప్రత్తిపాడు జనసేన సమన్వాయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి)



శంఖవరం మార్చ్ 12 మనం ప్రతినిధిః జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా నమోదవుతోంది ఫిబ్రవరి 26వ తేదీన మొదలైన సభ్యత్వ నమోదు ఊరూరా సాగుతోంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేరిశెట్టి సూర్యకిరణ్ (బాబి) గురువారం ' శంఖవరం మనం దినపత్రిక ప్రతినిధి గునపర్తి అపురూప్ ' తో చారవాణిలో మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ తోపాటు పొరుగు రాష్ట్రాల్లో ఉన్న జనసేన శ్రేణులు, అభిమానులు సభ్యత్వాన్ని పొందుతున్నారని అన్నారు. ప్రవాస భారతీయులు ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాన్ని తీసుకొంటున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదు గడువును 17వ తేదీ వరకూ పొడిగించాలని జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

## నూతన సీఐకు జనసైనికుల శుభాకాంక్షలు



ఇబ్రహీంపట్నం, మార్చి 12, (మనం న్యూస్) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన సిఐగా భాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యం ను గురువారం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ సిఐను శాలువాతో సత్కరించి... వెంకటేశ్వర స్వామి మెమొంటో ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలు పరిరక్షించాలని, స్థానికంగా సమస్యలను వారికి వివరించారు. తప్పకుండా అందరి సహకారంతో క్రైమ్ రేట్ తగ్గింపుకు, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సీఐ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , జనసేన పార్టీ నాయకులు నాని, యశ్వంత్, శ్రీనివాసరావు, హరీష్, కోటేశ్వరావు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు



ఏలేశ్వరం, మార్చి, 12:-(మనం న్యూస్ ):పంచాయతీ నుండి నగర పంచాయతీగా రూపాంతరం చెందిన ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధి పేరుతో పన్నుల రూపంలో ప్రజల నుండి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న అధికారులకు త్రాగునీరు వృధాగా పోతున్న కలుషితం అవుతున్న వారి కంటికి కనబడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీగా రూపాంతరం చెందిన ఏలేశ్వరం పట్టణం లో త్రాగునీటి పైపులు 16 చోట్ల ముఖ్యంగా సువ్వయం పేట (కుమ్మర వీధి) లో డ్రైనేజీల నుండి వెళ్లడంతో ఆ పైపులు కు లీకులు ఉండడం వల్ల డ్రైనేజీ నుండి వచ్చే మురుగునీరు త్రాగునీటితో కలిసిపోవడంతో అదే నీరు స్థానిక ప్రజలు త్రాగడం ద్వారా అనేక రోగాల బారిన పడుతున్నట్లు అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. కుళాయిల నుండి వచ్చే త్రాగునీరు నియంత్రణ లేకపోవడంతో ఆ నీరు వృధాగా పోవడం గమనార్హం. అయినా అధికారులకు కనపడని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# అనారోగ్య బాధితునికి రూ. లక్ష ఆర్థిక సహాయం చేసిన కొణిదల



ఆచంట మార్చి 12 మనం న్యూస్ : ఆచంట గ్రామానికి చెందిన బొలిశెట్టి మణికంఠ అనారోగ్యానికి గురికావడంతో జనసేన పార్టీ నాయకుడు కొణిదల సత్యనారాయణ స్పందించి స్ప్రీన్ సర్జరీ చేసేందుకు 1.00.000 రూపాయలు తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికిఅందజేశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్ మణికంఠను పరామర్శించి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని నిరంతరం ప్రజాసేవలో ముందుకు సాగుతామని అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ బాధితునికి 1,80,000 విడుదల చేయడం జరిగిందని బాధితుని కుటుంబం తరపున ఎమ్మెల్యే పితానికి జవ్వాది బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు అనారోగ్య మారిన పడిన మణికంఠ కు ఆపరేషన్ విజయవంతం కావాలని జవ్వాది ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దాసిరెడ్డి పుణ్యవతి నంబూరి విజయ్ నిమ్మన వీరశేఖర్ కడలి శ్రీనివాస్ దమ్మ వాసు మాతంశెట్టి శ్రీనివాస్ నిమ్మన సత్యనారాయణ లింగోలు రాఘవులు తదితరులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు.

# పాలకొల్లు లో ఘనంగా వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాలకొల్లు, మార్చి 12,మనం ప్రతినిధిః వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయం నందు వైస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.వేడుకల్లో పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల గోపి ,మాజీ ఎమ్మెల్సీ, జడ్పీ మాజీ చైర్మన్ మేకా శేషుబాబు,మాజీ ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్,డీసీఎంస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం సంయుక్త కార్యదర్శి మామిడి శెట్టి చిట్టిబాబు,టౌన్ ప్రెసిడెంట్ కోరాడ శ్రీను గారు,డీటీడీసీ బాబు , క్ర జయ సరిత, మద్దా చంద్ర ,జోగాడ ఉమా మహేశ్వరావు,పెచ్చేటి లక్ష్మి విమల ,గవర బుజ్జి , జోగి వెంకటేశ్వర రావు , జోగి వడ్డీ కాసులు , కవురు గాంధీ ,గంటా వెంకన్న ,శీలం సూరిబాబు ,కవురు రాంపండు ,మోర్త గిరీష్ ,కట్టా డాక్టర్ బాబు ,దేశంశెట్టి రాము , దేవరీపల్లి సత్తిబాబు ,సనమండ వీరాస్వామి ,దొమ్మేటి శ్రీను , దొమ్మేటి లోకేష్ ,దైవ కృప ,అంగర రమేష్ , బందెల నరేష్ , మట్టా సుబ్రహ్మణ్యం , అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్‌ను పరిశీలించిన లంక లితీష్

మైలవరం మార్చి 12 మనం న్యూస్ః స్థానిక మండలం లోని తారకరామా నగర్ లోని స్కూల్ నందు మిడ్ డే మీల్స్ ను పరిశీలించిన తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ స్కూల్ నందు మధ్యాహ్న భోజనం పై వచ్చిన సమస్యను ఎమ్మెల్యే చౌరవ తో పరిష్కరించగా ఈ రోజు లంక లితీష్ మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. మెనూ ప్రకారంగానే భోజనం పెట్టడం జరిగిందని పిల్లలందరూతో కలిసి భోజనం చెయ్యగా, పిల్లలందరూ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు మా సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయవంతంగా వరల్డ్ కిడ్నీ డే అవేర్నెస్ వాకథాన్

- కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రముఖ నటి మౌబానీ సర్కార్




గాంధీనగర్ మార్చి,12 మనం న్యూస్: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో మూత్రపిండాల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఏపీ నెఫ్రాలజిస్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన కిడ్నీ హెల్త్ అవేర్నెస్ వాకథాన్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్యంపై చైతన్యం కల్పించడంలో ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అవయువ దానం పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడం, ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్న డాక్టర్ అమ్మన్న ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయులని ప్రశంసించారు. ఎగ్జిక్యూటివ్ క్లబ్ సర్వీస్ రోడ్ వద్ద ప్రారంభమైన ఈ వాకథాన్ సిద్ధార్థ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్ వరకు సాగింది. వైద్యులు, మెడికల్, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టి. సాయి సుధీర్, సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. యేడుకొండలరావు, విజయ స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ టి. అర్జునరావు, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ రాధిక, డాక్టర్ విఠల్, డాక్టర్ అక్కినేని మణి, తదితరులు పాల్గొన్నారు.
కిడ్నీ హెల్త్ ఫర్ ఆల్ - కేరింగ్ ఫర్ పీపుల్, ప్రొటెక్టింగ్ ది ప్లానెట్ అనే నినాదంతో నిర్వహించిన ఈ అవేర్నెస్ వాకథాన్ ప్రజల్లో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంపొందింపజేసింది.

# నేడు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధుల విడుదల

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



(విజయవాడ,మార్చి,12,మనం ప్రతినిధి)అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద మూడో విడతలో అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని.. జిల్లాలో ఈ పథకం మూడో విడత కింద ఈ నెల 13న రూ. 67.69 కోట్లు లబ్ధిచేకూరుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద ఇప్పుడు మూడో విడతలో 1,18,629 మంది లబ్ధిదారులకు రూ. 4 వేలు చొప్పున రూ. 47.45 కోట్లు లబ్ధి జరుగుతుందని.. అదేవిధంగా పీఎం కిసాన్ కింద 1,01,200 మంది లబ్ధిదారులకు రూ. 2 వేలు చొప్పున రూ. 20.24 కోట్లు జమవుతుందని వివరించారు.మూడు విడతలుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రూ. 14,000 చొప్పున మొత్తంగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ. 20,000 చొప్పున ఆర్థిక మద్దతు కల్పిస్తున్నట్లు వివరించారు. నిధులను ఖాతాల్లో జమచేసే కార్యక్రమాలు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలోనూ జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



# బియ్యం బస్తా అందజేత

ఏలేశ్వరం,మార్చి 12(మనం న్యూస్): స్థానిక క్వారీపేట కాలనీలో ఇటీవల డొకు నూకరత్నం అనే నిరుపేద వృద్ధురాలు అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకుని వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ నాగమణి ఆర్థిక సహాయంతో బియ్యం బస్తాను దిన కార్య నిమిత్తం వృద్ధురాలు ఆలనా పాలనా చూసుకునే కాకాడ సుబ్బలక్ష్మి కి గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,కాలనీవాసులు నాళం శ్రీను, పార సత్యనారాయణ, జుత్తుల శ్రీను,బత్తుల నాగేశ్వరరావు,పారా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

ముమ్మిడివరం మార్చి 12 మనం న్యూస్ : వైయస్సార్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం ముమ్మిడివరం వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు తిల్లమ్మ చెరువు గట్టున ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ముమ్మడివరం పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ కార్యక్రమం తదుపరి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పొన్నాడ సతీష్ కుమార్ మరియు వైయస్సార్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యులు పితాని బాలకృష్ణ మరియు ఎస్సీసీ సభ్యురాలు కాశి బాలముని కుమారి మరియు రాష్ట్ర నాయకులు మండల అధ్యక్షులు మండల ప్రెసిడెంట్లు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళ సాధికారత కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట మార్చి 12 మనం న్యూస్: జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు లో నిలిచిపోయిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని పూర్తిచేసి మహిళ సాధికారత కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజ గోపాల్ తెలిపారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో నిలిచిపోయిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని అధికారులు మరియు స్థానిక నేతలతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో నిలిచిపోయిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక కోటి రూపాయల నిధులను కేటాయించిందని తెలిపారు.
ఎంపీ కె. శివనాథ్ (చిన్ని) నాయకత్వంలోని కేసినేని ఫౌండేషన్ మరియు ఎన్ఐఆర్డీ సహకారంతో ఈ భవనాన్ని మహిళా సాధికారత కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

# మీ సొంత భూమిపట్టా పుస్తకం పై జగన్ ఫోటో ఉండడమేమిటి?

- గత వైసిపి విధానాలను ఎండగట్టిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నెహ్రూ



గోకవరం మార్చి 12 ( మనం న్యూస్ ): రైతుల భూములపై పూర్తి హక్కు, భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఆ దిశగా తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం సూదికొండ గ్రామంలో రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ కలిగిన నూతన పట్టా పాస్ పుస్తకాలను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి రైతులు, భూమి యజమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రైతు భూమి అంటే రైతుకే సంపూర్ణ హక్కు ఉండాలని కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రైతుల భూములపై అనేక సందేహాలు, వివాదాలు సృష్టించే పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా విమర్శించారు. రైతుల ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణ పెంచే విధంగా ఆ చట్టాన్ని అమలు చేయాలని ప్రయత్నించారని, దీనివల్ల రైతుల్లో భయం మరియు అనిశ్చితి నెలకొన్నదన్నారు. ఈ విషయాలను గమనించిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపించారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దస్త్రాలు పరిష్కారం లో ప్రథమ స్థానంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా

అమలాపురం మార్చి 12 మనం న్యూస్ : ఇ-ఆఫీస్ ద్వారా దస్త్రాల పరిష్కారంలో రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా సంయుక్త కలెక్టర్ టి నిశాంతి పేర్కొన్నారు. అమరావతిలో ముఖ్య మంత్రి ఈనెల 11 ,12 తేదీలలో జిల్లా కలెక్టర్ లతో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో ఇ -ఆఫీస్ ద్వారా ఫైల్స్ పరిష్కారంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా సంయుక్త కలెక్టర్లు జాబితా ప్రభుత్వం విడుదల చేసిం దని జె సి తెలిపారు.ఈ జాబితాల్లో సంయుక్త కలెక్టర్ల కేటగిరీ లో డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సంయుక్త కలెక్టర్గా విధులు నిర్వర్తిస్తున్న టి.నిశాంతి ప్రథమస్థానం లో నిలిచారన్నారు.ఈ ఆఫీస్ ద్వారా దస్త్రాల పరిష్కారంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి నందుకు కార్యాలయ సిబ్బందికి జె సి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలోనే ప్రథమస్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అభినం దనలు తెలిపారు. కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు ప్రసంగిస్తూ ఇ -ఆఫీస్ ద్వారా దస్త్రాల పరిష్కార విష యంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించడం గర్వకారణమ న్నారు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ఈ విజయాన్ని స్వీకరించడం అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుం దన్నారు.కోనసీమ జిల్లా భవిష్యత్తులో కూడా ఇలాంటి రికార్డులు సాధించేందుకు సిబ్బంది అందరూ కట్టుబడి ఉన్నామని వారు తెలిపారు



# ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు
- జగ్గయ్యపేటలో ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగ్గయ్యపేట మార్చి 12 మనం న్యూస్: ప్రజల ఆశలు ఆశయాలు ఆశీర్వాదంతో ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయం లో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఆధ్వర్యంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా దివంగత నేతడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ ఆవిర్భావ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేనీ కుమారి బీసీ సెల్ ఉపాధ్యక్షులు చేని రాంబాబు, జిల్లా కార్యదర్శి జి పెద్దోడు, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు డేరంగుల శ్రీను నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎం రామారావు తదితర నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల వసూలుకు క్షేత్ర స్థాయిలో ఎంపీడీవో



కాత్రేనికోన మార్చి 12 మనం ప్రతినిధి: కాత్రేనికోన స్వర్ణ గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ నారాయణ గురువారం ఆకస్మిక సందర్శన చేసారు. స్వర్ణ గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న పౌర సేవలపై ఆరాతీశారు. అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని హితవు పలికారు. అనంతరం ఇంటి పన్ను వసూలుకై క్షేత్ర స్థాయిలో పర్యటించారు. విధిగా ఇంటిపన్ను చెల్లించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఆయన వెంటపంచాయతీ కార్యదర్శి జె వి వి సత్యనారాయణ, సచివాలయం సిబ్బంది శిరీష, విజయ్ కుమార్ ,గ్రామ పంచాయతీ సిబ్బంది ఈశ్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అల్లవరం మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి: అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ,మాజీ ఎంపీ చింతా అనురాధ తో కలిసి వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ,అందరికీ పార్టీ 16 ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాబూజీ, మండల పరిషత్ అధ్యక్షులు. ఇళ్ల శేషగిరిరావు,జెడ్పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, వైస్ ఎంపీపీ వడ్డీ గంగా భవాని,రాష్ట్ర వైసీపీ కార్యదర్శి చెల్లిబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గ్రామ కమిటీ అధ్యక్షు లు,మరియు వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్యాస్ కొరత అంటూ అసత్య ప్రచారాలు నమ్మవద్దు



- ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం,మార్చి 12, (మనం న్యూస్) పశ్చిమాసియా యుద్ధ సంక్షోభ ప్రభావంతో దేశంలో ఎల్పీజీ కొరతపై అంటూ జరుగుతున్న అసత్య ప్రచారం ప్రజలు నమ్మవద్దని ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు తెలిపారు. పుకార్లకు ఎవరూ ప్రాధాన్యత ఇవ్వొద్దని తెలిపారు. అవసరాలకు తగినంత ఎల్పీజీపై సరఫరా ఎప్పట్లా 2.5 రోజుల్లోనే రీఫిల్ డెలివరీ జరుగుతుందని తెలిపారు. ఆందోళనతో రీఫిల్స్ అధిక బుకింగ్ తో అనవసర ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.
వినియోగదారులకు అందరికీ గ్యాస్ అందుబాటులో ఉంది అని తెలిపారు.మండలంలోని అందరూ గ్యాస్ డీలర్ల ను నిన్న సమావేశపరిచి వినియోగదారులు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూడాలని తెలిపారు.
గ్యాస్ సరఫరా విషయమై ఏమైనా ఇబ్బందులకు గురి అయితే వినియోగదారులు తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు



జగ్గంపేట మార్చి 12(మనం న్యూస్): కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట గ్రామంలో మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సి ఈ సి మెంబర్ జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో గురువారం ఉదయం నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల చంటిబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతులు చంటిబాబు మాట్లాడుతూ ప్రజల మెప్పుతో కూడిన పార్టీ ప్రజల కోసం నిలబడిన పార్టీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడిందని అనేక సంక్షేమ కార్యక్రమాలకు పునాదిగా నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, జ్యోతుల చంటిబాబు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు క్షేమమే కూటమి ధ్యేయం

- ఏఎంసి వైస్ చైర్మన్ అమ్మనేని జ్వాల ప్రసాద్



(నందిగామ,మార్చి, 12,మనం న్యూస్): నేడు అన్నదాత సుఖీభవ 3వ విడత నిధులు జమ.అవుతుందని 46.80 లక్షల మంది ఖాతాల్లో రూ.2,808 కోట్ల జమ. రైతుల ఖాతాల్లో రూ.6 వేలు చొప్పున ప్రభుత్వం జమ చేయనుందని, గన్నవరం సభలో సీఎం చంద్రబాబు విడుదల చేస్తారని జ్వాలా తెలిపారు. నందిగామ నియోజకవర్గానికి సంబంధించి నందిగామ మండలానికి 3.42 కోట్ల నిధులు ,చందర్లపాడు మండలానికి 6.07 కోట్ల నిధులు,కంచికచర్ల మండలానికి 3.72 కోట్ల నిధులు,వీరులపాడు మండలానికి 4.15 కోట్ల నిధులు మొత్తంగా 17 కోట్ల 36 లక్షల రూపాయలు నందిగామ మండలం ఐతవరం గ్రామంలో ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంచనంగా విడుదల చేయనున్నారు. రైతు క్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుట కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిత్యం తపన పడుతున్నారని. అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులు విడుదల ఒక పండుగ లా జనం లోకి తీసుకు వెళ్ళాలని జ్వాలా పిలుపునిచ్చారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన సామినేని



జగ్గయ్యపేట మార్చి 12 మనం న్యూస్ : ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభకు ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సామినేని రాజ్యసభకు ఎంపికై నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది గెంటేల చక్రవర్తి, తదితర ప్రముఖులు నేతలు పాల్గొన్నారు. కావూరి సాంబశివరావుకు నివాళులర్పించిన సామినేని ఉదయభాను ఇటీవల మృతి చెందిన సీనియర్ బిజెపి నేత మాజీ కేంద్ర మంత్రి కావూరి సాంబశివరావు పార్థివదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించి నివాళులర్పించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో కావూరి సాంబశివరావు పార్థివ దేహాన్ని సందర్శించిన సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మెరైన్ పోలీసుల అవగాహనా సదస్సు




అల్లవరం మార్చి 12 మనం న్యూస్ ప్రతినిధి: అల్లవరం మండలం ఓడలరేవు బీవీసి కాలేజ్ లో ఓడలరేవు మెరైన్ ఇన్స్పెక్టర్ - ఎం వివిఎస్ఎన్ మూర్తి మరియు వారి ఇతర సిబ్బందితో కలసి అవగాహనా శిబిరం నిర్వహించి, యువత ఎట్టిపరిస్థితుల్లోనూ గంజాయి లేదా ఇతర మత్తు, మాదకద్రవ్యాల జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తు పాడుచేసుకోవద్దని ఇన్స్పెక్టర్ హితవు పలికారు. ఎస్సై లు రమేష్, పుల్లయ్య సైబర్ నేరాలలో ఈజీ మనీ, డిజిటల్ అరెస్ట్, వాయిస్ క్లోనింగ్ ల పట్ల అవగాహన కలిగించి, డబ్బుల పట్ల జాగ్రత్తలు వివరించారు. ఈ సదస్సుకు ఓడలరేవు మెరైన్ పి ఎస్ రైటర్ రాజేష్ , మెరైన్ ఇంటలిజెన్స్ టీం - విజయ్ , భీమరాజు, బీవీసి కాలేజ్ యాజమాన్యం తరపున చలమయ్య,మరియు వారి సిబ్బంది హాజరయ్యారు.

# కఠిన సవాళ్లు ఎదుర్కోవడం ఇష్టం: బుమ్రా



టీమ్ఇండియా ఫాస్ట్ బౌలర్ బుమ్రా టీ20 ప్రపంచకప్ విజయం గురించి మాట్లాడాడు. ఆ వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. తనకు కఠిన సవాళ్లు అంటే ఇష్టమని బుమ్రా వీడియోలో పేర్కొన్నాడు. 'నాకు కఠిన సవాళ్లు ఎదుర్కోవడం అంటేనే ఇష్టం. మంచి ప్రదర్శన చేసి, సత్తా చాటినప్పుడు.. అది నాలో చాలా ఆనందాన్ని నింపుతుంది. దానికి మించిన సంతోషం మరోటి లేదు. నేను గుజరాత్ లోనే క్రికెట్ ఆడటం ప్రారంభించా. వరల్ కప్ కూడా ఇక్కడే గెలిచాం. ఫైనల్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలిచింది కూడా ఇక్కడే' అని బుమ్రా అన్నాడు. వన్డే వరల్ కప్ 2023లో భారత్ తృటిలో టైటిల్ ను కైవసం చేసుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఆ మ్యాచ్ సైతం అహ్మదాబాద్ లోనే జరిగింది. ఆ విషయాన్ని బుమ్రా గుర్తు చేసుకున్నాడు. 'గతంలో మేం తృటిలో ఓడిపోయాం. కానీ ఈ సారి గెలిచాం. చాలా ఆనందంగా ఉంది. వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్ గెలవడం అంటే మామూలు విషయం కాదు. దేవుడికి కృతజ్ఞతలు. అతడు చాలా దయగలవాడు' అని జస్ ప్రీత్ బుమ్రా అన్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్ లో బుమ్రా బంతితో చక్కగా రాణించాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ వేసిన అతడు కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. 256 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ జట్టు 159 రన్స్కు పరిమితం కావడంలో తన వంతు పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

# 'వృష కర్మ' కోసం బీస్ట్ మోడ్‌లోకి నాగ చైతన్య!



అక్కినేని వారి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అక్కినేని నాగ చైతన్య హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ వర్మ తెరకెక్కిస్తున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం 'వృష కర్మ' కోసం అందరికీ తెలిసిందే. రీసెంట్ గానే వచ్చిన గ్లింప్స్ తో ఆడియెన్స్ కి థియేటర్స్ లో సాలిడ్ థ్రిల్స్ గ్యారెంటీ అనే హామీ ఇచ్చారు. అయితే ఈ సినిమా కోసం నాగ చైతన్య ఓ కొత్త లుక్ ని సిద్ధం చేసిన సంగతి తెలిసిందే.

గత చిత్రం తండేల్ లో డీ గ్లామ్ లుక్ లోకి మారిన చైతు ఈ సినిమా కోసం మాత్రం మంచి స్టైలిష్ గా రెడీ అయ్యాడు. ఇక లేటెస్ట్ గా సినిమాకి సంబంధించి కొన్ని ఫోటోలు కూడా తాను షేర్ చేసుకోవడం జరిగింది. బీయింగ్ అర్జున్ అంటూ ఇందులో తన 6 ప్యాక్ బాడీ ఫొటోతో ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరిచాడు అని చెప్పవచ్చు. మంచి బల్క్ బాడీని ఈ సినిమా కోసం తాను సిద్ధం చేస్తున్నట్టుగా జిమ్ నుంచి డంబెల్స్ పట్టుకొని ఉన్న పిక్ ని షేర్ చేయడం జరిగింది.

### ఫ్యాన్స్ రియాక్షన్ అదిరింది

నాగ చైతన్య ఈ ఫోటో పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి వచ్చేసింది. హీరో సుశాంత్ లాంటి సెలబ్రిటీలతో పాటు వేలాది మంది అభిమానులు లైక్స్, ఫైర్ ఎమోజీలతో కామెంట్స్ సెక్షన్ ను హోరెత్తిస్తున్నారు. అన్నా.. మూవీ కోసం వెయిటింగ్, వృషకర్మ ఇన్ యాక్షన్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తన కొత్త లుక్ కు కారణమైన ఫిట్ నెస్ ట్రైనర్ కూడా స్పందిస్తూ.. నీ ఈ కొత్త లుక్ లో నా వంతు పాత్ర ఉన్నందుకు సంతోషం అని రిప్లై ఇవ్వడం విశేషం. ఈ రెస్పాన్స్ చూస్తుంటే, ప్రేక్షకులకు ఓ సాలిడ్ ట్రీట్ సిద్ధంగా ఉన్నట్లు అర్థమవుతోంది.

దీనితో వృష కర్మ కోసం తాను ఎలాంటి డెడికేషన్ ని చూపిస్తున్నాడో అర్థం అవుతుంది. ఇక దీనితో పాటుగా సెట్స్ నుంచి మరికొన్ని ఫోటోలు షేర్ చేయగా ఫ్యాన్స్ లో అవి వైరల్ గా మారాయి.

# అక్షర్ పటేల్‌ను క్షమాపణలు కోరా: సూర్య

టీ20 ప్రపంచ కప్పు టీమ్ఇండియా మూడోసారి నెగ్గిన సంగతి తెలిసిందే. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ఛాంపియన్ గా నిలిచింది. అయితే, సూపర్-8 దశలో దక్షిణాఫ్రికాతో పోరుకు అక్షర్ పటేల్ ను పక్కన పెట్టడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. అతడు భారత జట్టుకు వైస్ కెప్టెన్ గానూ ఉన్నాడు. ఆ మ్యాచ్ లో టీమ్ఇండియా ఓడిపోయింది. మ్యాచ్ ముగిసిన తర్వాత తాను అక్షర్ పటేల్ కు సారీ చెప్పినట్లు సూర్యకుమార్ తాజాగా వెల్లడించాడు. టీ20 ప్రపంచ కప్ నకు సంబంధించి అద్భుత క్షణాలను సూర్య గుర్తు చేసుకున్నాడు.

అది జట్టు నిర్ణయం..

''దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కు అక్షర్ పటేల్ ను బెంచ్ పైనే ఉంచాం. ఆ సమయంలో అక్షర్ పటేల్ చాలా ఆగ్రహంగా ఉన్నాడు. అనుభవం కలిగిన ప్లేయర్. ఓ ఫ్రాంచైజీ జట్టుకు నాయకత్వం వహించాడు. ఇప్పుడు వైస్ కెప్టెన్ గానూ ఉన్నాడు. కాబట్టి, అతడి ఆగ్రహంలో అర్థం ఉందనిపించింది. ఆ తర్వాత అతడికి క్షమాపణలు చెప్పా. పొరపాటు చేశాం.. క్షమించమని కోరా. అయితే, తుదిజట్టుపై నిర్ణయం టీమ్ మేనేజ్ మెంట్ తీసుకుంది. అక్షర్ పటేల్ కూడా అర్థం చేసుకున్నాడు. మరుసటి రోజు నుంచి మేమంతా మామూలుగానే మాట్లాడుకున్నాం'' అని సూర్య చెప్పాడు.





## డాల్బీ సినిమా వెర్షన్‌లో పెద్ది

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో తెరకెక్కిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పెద్ది కోసం అందరికీ తెలిసిందే. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సినిమాని చిత్ర యూనిట్ అన్ని రకాలుగా కూడా ఆడియెన్స్ కి మంచి ట్రీట్ ఇచ్చే విధంగా తెరకెక్కిస్తున్నారు. మరి లేటెస్ట్ గా మేకర్స్ ఓ క్రేజీ అనౌన్సమెంట్ ని అయితే అందించారు.

పెద్ది చిత్రాన్ని డాల్బీ సినిమా వెర్షన్ లో కూడా విడుదల చేస్తున్నట్టు ఖరారు చేశారు. సో థియేటర్స్ లో మెయిన్ గా డాల్బీ స్క్రీన్స్ లో పెద్ది ఎక్స్ పీరియెన్స్ మరింత పీక్ లో అనిపిస్తుంది అని చెప్పొచ్చు. ఇప్పుడు వరల్ వైడ్ గా కూడా ఈ టెక్నాలజీ బాగా పాపులారిటీ సొంతం చేసుకుంది. అందుకే మూవీ లవర్స్ కూడా ఈ వెర్షన్ ని బాగా ప్రిఫర్ చేస్తున్నారు. దీనితో మేకర్స్ కూడా ఈ ఇంట్రెస్టింగ్ మూవ్ తీసుకోవడం అనేది పెద్ది చిత్రానికి మంచి బూస్టప్ అని చెప్పొచ్చు.

# అన్నీ అన్నయ్యే చూసుకున్నాడు.. పెళ్లిలో ఇచ్చిన సలహా అదే: అల్లు శిరీష్



బ్యాచిలర్ లైఫ్ కు గుడ్ బై చెప్పి అల్లు శిరీష్ తన ప్రియురాలిని పెళ్లాడిన విషయం తెలిసిందే. ఘనంగా జరిగిన వీరి పెళ్లి ముచ్చట్లను తాజాగా ఆయన పంచుకున్నారు. వివాహం తర్వాత తొలిసారి ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడారు. తన కుటుంబం, స్నేహితులతో గడిపిన క్షణాలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. మామూలుగానే తన కుటుంబం చాలా పెద్దదని, ఇప్పుడది రెట్టింపైందని పేర్కొన్నారు. తన భార్య నయనిక చాలా స్మార్ట్ అంటూ కొనియాడారు. తను అందరితో త్వరగా కలిసిపోతుందని, ప్రేమగా చూసుకుంటుందని అన్నారు. ఇప్పటి వరకూ ఎక్కడికి వెళ్లినా తన ఒక్కడికే బిల్ కట్టేవాడినని, ఇకపై ఇద్దరి బిల్లు కట్టాలని సరదాగా చెప్పారు. ఇప్పుడు బాధ్యత మరింత పెరిగిందన్నారు.

పెళ్లిలో తన సోదరుడు అల్లు అర్జున్ ఇచ్చిన సలహా గురించి శిరీష్ మాట్లాడారు. ''పెళ్లి సమయంలో అన్నయ్య ఒక మాట చెప్పాడు. ఇంత పెద్ద వేడుకలో చిన్న చిన్న తప్పులు జరుగుతాయని.. అవేవి పట్టించుకోకుండా ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేయాలన్నాడు. నా జీవితంలో అత్యంత ముఖ్యమైన క్షణాలను ఆనందంతో ఆస్వాదించాను. ప్రతి ఈవెంట్ ను అన్నయ్య దగ్గరుండి చూసుకున్నాడు. వేడుకకు అందరి కంటే ముందు వచ్చి.. అన్నీ పనులు అయ్యాక ఇంటికి వచ్చేవాడు.'' అని శిరీష్ విశేషాలను గుర్తు తెచ్చుకున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక వివాహం కూడా శిరీష్ పెళ్లికి కొన్నిరోజుల ముందు జరిగిన విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండ తన పెళ్లి పనులు చూసుకుంటూనే శిరీష్ పెళ్లికి హాజరయ్యారని తెలిపారు.



# అల్లు సినిమాస్
## ప్రారంభించిన రేవంత్ రెడ్డి

'అల్లు సినిమాస్'ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రారంభించారు. హైదరాబాద్ లోని కోకాపేటలో అల్లు ఫ్యామిలీ నిర్మించిన ప్రీమియం మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి అయిన విషయం తెలిసిందే. గురువారం సాయంత్రం లాంచ్ ఈవెంట్ ను నిర్వహించారు. అందులో అల్లు ఫ్యామిలీతో పాటు దర్శకుడు రాఘవేంద్రరావు, పెద్ది సినిమా దర్శకుడు బుచ్చిబాబు, క్రిష్, డి సురేష్ బాబు, బన్నీ వాస్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ థియేటర్ కు సంబంధించిన ఏర్పాటులో అల్లు అర్జున్ పాత్ర ఐకానిక్ గా ఉంది. ఉగాది పండగ సందర్భంగా మార్చి 19న ధురంధర్-2, ఉస్తాద్ భగత్సింగ్ సినిమాలు ప్రదర్శించనున్నారు.

# నా ప్రైవేట్ లైఫ్‌లోకి ఎందుకొస్తున్నారు?
## ట్రోలర్స్‌కు 24 గంటల డెడ్లైన్ పెట్టిన నేషనల్ క్రష్!

గత కొన్నాళ్ల నుంచి యువత ఆసక్తిగా ఎదురు చూస్తున్న లవ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందణ్ణ పెళ్లి చేసుకొని ఒక కొత్త జీవితాన్ని ఆరంభించారు. కానీ మొన్నే పెళ్ళై ఆనందంగా గడపాల్సిన సమయం ఇది కానీ అప్పుడే రష్మికకి కొందరు మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ఇటీవల ఓ ఆడియో కాల్ రికార్డింగ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఇందులో రష్మిక తల్లి, ఎవరితోనో తన కూతురు ఎందుకు తన మాజీ రిలేషన్ షిప్ నుంచి బయటకి వచ్చింది అనేది చెప్పడం జరిగింది. అయితే ఇదే క్లిప్ ని ఇలా రష్మిక పెళ్ళైందో లేదో అప్పుడే కావాలని కొందరు సర్క్యులేట్ చేయడం మొదలు పెట్టారు. దీనితో రష్మిక ఈసారి మాత్రం ఉపేక్షించలేదు. గత ఎనిమిదేళ్లుగా దాటవేస్తూ వచ్చిన విషయాన్ని నా వరకు అంటే ఊరుకున్నాను కానీ ఇప్పుడు నా కుటుంబీకులు వరకు కూడా వస్తే ఇక మౌనం వహించేది ఉండదు అని అధికారిక ప్రెస్ నోట్ ని విడుదల చేసి హెచ్చరికే ఇచ్చింది. ఎన్నో కామెంట్స్, అవమానాలు తనకి ఈ ఎనిమిదేళ్లలో ఎదురైనప్పటికీ భరించాను అని కానీ ఇప్పుడు సహించేది లేదు అని మూవ్ ఆన్ అయ్యిన తర్వాత కూడా ఇప్పటికీ కొందరు కావాలని టార్గెట్ చేస్తూ కాంట్రవర్సీతో పైశాచిక ఆనందం పొందే ప్రయత్నం చేస్తున్నారని నేషనల్ క్రష్ మండిపడింది. ఇక ఫైనల్ గా ఎవరైతే తనపై సోషల్ మీడియాలో ఈ ఆడియో ఇతర నెగిటివ్ అంశాలు ప్రచారం చేసారో వారి అందరికీ ఆమె స్ట్రిక్ట్ వార్నింగ్ తో డెడ్ లైన్ పెట్టేసింది.

### 24 గంటల డెడ్ లైన్

తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, డిజిటల్ ప్లాట్ ఫామ్స్, ఇన్ ఫ్లుయెన్సర్లకు రష్మిక సీరియస్ వార్నింగ్ ఇచ్చి తన పరువుకు నష్టం కలిగించేలా ఉన్న ఆ కంటెంట్ ను, సంబంధిత కథనాలను 24 గంటల్లోగా తొలగించాలని అల్టిమేటం జారీ చేసింది. అలా చేయని పక్షంలో, రేపటి నుంచి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, లీగల్ నోటీసులు పంపుతానని ఫైర్ అయ్యింది.



# దేవీ మాస్ బీట్స్‌తో అద్దిరిపోయిన 'ఉస్తాద్' నుంచి సరికొత్త సాంగ్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ సినిమానే ఉస్తాద్ భగత్ సింగ్. దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన ఈ మాస్ మసాలా ఎంటర్టైనర్ లో పవన్ సరసన రాశి ఖన్నా, శ్రీలీల నటిస్తుండగా ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా మూడో సాంగ్ వచ్చేసింది. నిన్ననే కాలరే ఎత్తరా అంటూ వచ్చిన ప్రోమో ఒకింత ఓకే అనిపించింది కానీ ఫుల్ సాంగ్ విన్నాక మాత్రం నిన్న పెదవి విరిచిన వారు కూడా హమ్ అయ్యేలా దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేసారని చెప్పొచ్చు. పక్కా తన మార్క్ మాస్ బీట్స్ తో దేవి అదరగొట్టేస్తే పవన్ తన చార్మింగ్ లుక్స్, సింపుల్ స్టెప్స్ తో డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్ తో ఆకట్టుకున్నారు. ఇక ఈ సాంగ్ లో పవన్ తో రాశి ఖన్నా కలిసి స్టెప్పులేయడం విశేషం. అలానే గ్రాండ్ సెటప్, బోలెడుమంది డాన్సర్స్ తో సాంగ్ మరింత నిండుగా థియేటర్స్ లో మాత్రం ఫ్యాన్స్ కి ఫీస్ట్ ఇచ్చేలా సాగుతుంది అని చెప్పవచ్చు. మరీ ముఖ్యంగా ఇందులో కాసర్ల శ్యామ్ సాహిత్యానికి, రామ్ మిర్యాల గాత్రం మరింత ప్రధాన ఆకర్షణగా నిలిచాయని చెప్పొచ్చు. సో మొత్తానికి మాత్రం ఫ్యాన్స్ కి మాస్ ఆడియెన్స్ కి ఈ సాంగ్ ఒక ట్రీట్ గా నిలుస్తుంది.






Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151,
And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.